## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:315 | మంగళవారం జూన్ 16, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందం

### స్వాగతిస్తూ ఎక్స్ వేదికగా మోడీ ప్రకటన

అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందంపై భారత ప్రధాని నరేంద్రమోదీ స్వాగతించారు. ఉద్రిక్తతలను ముగించేందుకు ఇరుదేశాలు ఓ అంగీకారానికి రావడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ ఖాతాలో మోదీ పోస్ట్ చేశారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల వల్ల ప్రపంచవ్యాప్తంగా అనేక ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావం పడింది. ఎన్నో దేశాల్లో ప్రాణనష్టం వాటిల్లింది. పేజి 2లో ▶



## బిస్కెట్లు ఇస్తానని ఆశచూపి.. మూడేళ్ల బాలికపై అత్యాచారం



2లో ▶

## పార్టీ కంటే దేశ సమగ్రతకే ప్రాధాన్యం: పవన్ కల్యాణ్



2లో

## ఎంఎస్‌పీ కొనుగోళ్లపై కేంద్రాన్ని ప్రశ్నించిన తుమ్మల

**కనీస మద్దతు ధరకు పంట ఎందుకు కొనుగోలు చేయట్లేదు?: మంత్రి తుమ్మల**



హైదరాబాద్: కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)కు పంటలను కొనుగోలు చేస్తామన్న కేంద్ర ప్రభుత్వం ఎందుకు కొనుగోలు చేయట్లేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రశ్నించారు. కనీస ధరలు వస్తాయని ఆశగా సాగు చేసిన రైతులకు న్యాయం జరగట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో టీజీ మార్క్‌ఫెడ్ కార్యాలయంలో మొక్కజొన్న కొనుగోళ్లపై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఇప్పటికైనా సేకరించిన పంటలను కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు..

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికతో ప్రజలకు చేరువయ్యాం

- కొన్ని విభాగాలు ఇంకా ప్రజల్లోకి వెళ్లలేక పోయాయి
- అన్ని శాఖలు చేపట్టిన కార్యక్రమాలకు ప్రచారం కల్పించాలి
- గ్రామాల్లో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- మీడియా, డిజిటల్ మీడియా ద్వారా చేసిన పనులకు ప్రాచుర్యం
- క్షేత్రస్థాయిలో వెళ్లని అధికారులపై చర్యలు తప్పవు
- ప్రగతి ప్రణాళికపై సచివాలయంలో సీఎం రేవంత్ సమీక్ష



ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో చేపట్టిన కార్యక్రమాలను కొన్ని విభాగాలు ఆశించినంతగా చెప్పుకోలేక పోయాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. వెంటనే అన్ని శాఖలు తాము చేపట్టిన కార్యక్రమాలకు తగినంత ప్రచారం కల్పించాలని సూచించారు. సంబంధిత ఉన్నతాధికారులు ఆ బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు. మీడియా, డిజిటల్ మీడియా ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు తాము చేసిన మంచి పనులు చెప్పుకోవాలని అధికారులకు సూచించారు. వివిధ స్థాయిల్లో జరిగిన కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, ప్రజల నుంచి వచ్చిన ఫీడ్ బ్యాక్ను నమోదు చేయాలని, గ్రామాల్లో వచ్చిన సమస్యలను కూడా ఆయా శాఖలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ మూడు నెలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, చేసిన శంకుస్థాపనలు, ఆస్తుల వివరాలన్నీ నమోదు చేయాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మార్చి 16 నుంచి జూన్ 12 వరకు చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంతో ప్రజా ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువైందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. 9 రోజుల పాటు రాష్ట్రమంతటా జరిగిన కార్యక్రమాలపై సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. విభాగాల వారీగా చేపట్టిన కార్యక్రమాలు, వాటి ద్వారా వచ్చిన ఫలితాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా అన్ని విభాగాలు తాము జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు చేపట్టిన కార్యక్రమాల వివరాల నివేదికలను సమర్పించాయి. 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో చురుగ్గా పాల్గొన్న విభాగాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. ప్రధాన కార్యదర్శుల నుంచి జిల్లా కలెక్టర్ వరకు అన్ని విభాగాల ఉన్నతాధికారులు ప్రతినెలా క్షేత్రస్థాయికి వెళ్లాలని గతంలోనే ఆదేశించిన విషయాన్ని గుర్తు చేశారు. క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లని అధికారులు, జిల్లా కలెక్టర్లపై తనకు నివేదిక ఇవ్వాలని చీఫ్ సెక్రటరీని సీఎం ఆదేశించారు. వారిపై క్రమశిక్షణా ఉల్లంఘన చర్యలు ఎందుకు తీసుకోకూడదో.. వెంటనే వివరణ కోరాలని చెప్పారు.

2లో ▶

## సంక్షేమ రంగాల్లో అపూర్వ ప్రగతి



- మహిళా సాధికారతకు పెద్దపీట
- అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతం
- మహిళల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం
- గిరిజన విద్యాసంస్థల నూతనీకరణ

**అమరావతి, జూన్ 15 (సదా మీకోసం):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో గత రెండేళ్లలో మహిళా, శిశు , గిరిజన సంక్షేమ రంగాల్లో అపూర్వ ప్రగతి సాధించినట్లు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. సచివాలయంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 56,746 అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా 20 లక్షల మందికి పోషకాహార సేవలు అందిస్తున్నామన్నారు. 2లో ▶

## తెలంగాణ అమరవీరులను గుర్తించేందుకు 12 ఏళ్లు సరిపోలేదా?: పవన్

దిల్లీ: తెలంగాణ అమరవీరులకు నివాళు లర్పించేందుకు బయల్దేరితే రాష్ట్ర ప్రభుత్వం పర్మిషన్ ఇవ్వలేదని జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. ఇండియా గేట్‌కు వెళ్లి సైనికులకు వందనం చేయాలంటే కశ్మీర్, పంజాబ్‌లో పుట్టాలా?అని ప్రశ్నించారు. దిల్లీలో పార్టీ నేతలతో నిర్వహించిన సమావేశంలో పవన్ మాట్లాడారు. 2లో ▶



## ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేసింది



- విద్యుత్ చార్జీల పెంపు ఉండదు
- పల్నాడు పారిశ్రామిక అభివృద్ధి
- భారీగా సంక్షేమ పథకాల అమలు
- పల్నాడులో రెండు సీబీజీ ప్లాంట్లు

**నరసరావుపేట, జూన్ 15 (సదా మీకోసం):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. నరసరావుపేటలో నిర్వహించిన కూటమి రెండేళ్ల విజయోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆయన రైతులకు సబ్సిడీపై ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాలు, లబ్ధిదారులకు ఆటోలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి అనే రెండు చక్రాలపై రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. 2లో ▶

## బాల్య వివాహాల నివారణకు చర్యలు

తరుణి స్వచ్ఛంద సంస్థతో ప్రభుత్వం అవగాహన రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడతామన్న సీతక్క

2లో ▶



# సంపాదకీయం

## 21వ శతాబ్ది కవిత్వం ఎటు నుంచి ఎటు వైపు...

21వ శతాబ్ది తెలుగు కవిత్వంలో మనిషి పరిచయాన్ని మనం మూడు ప్రధాన కోణాల్లో చూడవచ్చు. మొదటిది-- ప్రపంచీకరణ, యాంత్రికత మధ్య మనిషి స్థితి. గ్లోబలైజేషన్ తర్వాత వచ్చిన మార్పులు మనిషిని ఒక వైపు ప్రపంచ పౌరుడిగా నిలబెడితే, మరోవైపు ఒక యంత్రంలో భాగంగా మార్చేశాయి. సోషల్ మీడియాలో వేలమంది 'ఫ్రెండ్స్' ఉన్నా, మనిషి లోలోపల అనుభవించే తీవ్రమైన ఒంటరితనాన్ని ఆధునిక కవిత్వం బలంగా పట్టుకుంది. దీనికి తోడు వినియోగవాదం పెరిగిపోయి, వస్తువులే మనిషి విలువను నిర్ణయించే ఈ కాలంలో, తన ఉనికిని కోల్పోతున్న సామాన్యుడి వేదన నేటి కవిత్వంలో స్పష్టంగా కనిపిస్తుంది. రెండవది-- అస్తిత్వ చైతన్యం, బహుళ స్వరాలు. ఈ శతాబ్దపు కవిత్వంలో మనిషి అంటే కేవలం ఒక మూస మనిషి కాదు. లింగ, కుల, ప్రాంతీయ అస్తిత్వాలు ప్రధాన భూమిక పోషిస్తున్నాయి. దళిత, బహుజన, మైనారిటీ స్వరాల ద్వారా అణచివేతకు గురైన మనిషి తన చరిత్రను తానే తిరగరాసుకుంటున్న ప్రక్రియ కనిపిస్తుంది. అలాగే స్త్రీవాద దృక్పథంతో గృహ హింస నుంచి సామాజిక వివక్ష వరకు, స్త్రీ తన ఉనికినీ తన దేహంపై తనకున్న హక్కునూ కవితాత్మకంగా ప్రకటిస్తోంది. మూడవది-- పర్యావరణం, సాంకే తికతతో మనిషికి ఉన్న సంబంధం. పర్యావరణ స్పృహతో ప్రకృతి విధ్వంసానికి కారణమవుతున్న మనిషిని హెచ్చరిస్తూనే, తన మూలాల కోసం పరితపించే మానవుడిని నేటి కవిత్వం ఆవిష్కరిస్తోంది. అదే సమయంలో, స్మార్ట్‌ఫోన్ తెరల వెనుక దాక్కున్న భావోద్వేగాలను, వర్చువల్ ప్రపంచంలో కరిగిపోతున్న మానవీయ సంబంధాలను విమర్శనాత్మకంగా విశ్లేషిస్తూ ఒక 'డిజిటల్ మనిషి'ని కళ్ళకు కడుతోంది.

మొత్తంగా చెప్పాలంటే, 21వ శతాబ్దపు వచన కవిత్వంలోని మనిషి ఛిద్రమైన వ్యక్తిత్వం కలవాడు. అతడు ఒకవైపు ఆధునిక పురోగతిని ఆస్వాదిస్తూనే, మరోవైపు నైతిక విలువల పతనాన్ని చూసి భయపడుతున్నాడు. ఈ కాలపు కవిత్వం మనిషిని దేవుడిగానో, రాక్షసుడిగానో చిత్రించకుండా... లోపాలు, ఆశలు, ఆవేదనలు ఉన్న ఒక సజీవ అస్తిత్వంగా గుర్తిస్తూ, అతడి నిజమైన ఆత్మకథను ఆవిష్కరిస్తోంది.

నేటి కవిత్వంలో అస్పష్టత తగ్గి వస్తువుకు ప్రాధాన్యత పెరిగింది. కవులు పాఠకులకు సులభంగా అర్థమయ్యేలా రాయగలుగుతున్నారు. భావ, అభ్యుదయ, విప్లవ కవితా ఉద్యమాల ఉధృతి తగ్గినప్పటికీ, అవి ఇంకా కవిత్వంలో కనిపిస్తూనే ఉన్నాయి. కవిత్వంలో సామ్రాజ్యవాద నిరసన, రాజకీయ ధోరణులను ఎండగట్టడం, ప్రజాస్వామ్య పరిరక్షణ వంటి అంశాలకు ప్రాధాన్యత పెరిగింది. విప్లవ కవిత్వంలో సాయుధ పోరాట తీవ్రత తగ్గింది. ముఖ్యంగా ఈ శతాబ్దంలో అస్తిత్వ ఉద్యమ కవిత్వం (స్త్రీ, దళిత, మైనారిటీ, బీసీ, ప్రాంతీయ వాదాల కవిత్వం) చాలా బలంగా నిలిచింది.రూప నిర్మాణంలో కవులు సరికొత్త ప్రయోగాలు చేస్తున్నారు. పేరాగ్రాఫ్ కవిత్వం వచ్చింది. కవిత్వ పాద విభజనలో ప్రయోగాలు ఇందులో భాగమే. సమాజంలో మాట్లాడే తెలుగులో ఆంగ్ల పదాలు దొర్లినట్లే, కవిత్వంలోనూ ఆంగ్ల, వైజ్ఞానిక,

## సింగపూర్ పర్యటనలో సీఎం చంద్రబాబు



ఆంధ్రప్రదేశ్ – సింగపూర్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాలు, విమాన సర్వీసులు, ఎయిర్ కనెక్టివిటీపై ఇరువురు నేతలు 30 నిముషాల పాటు చర్చించారు. అమరావతి రాజధాని నిర్మాణాలను విదేశాంగ మంత్రికి వివరించిన సీఎం... తయారీ, సేవల రంగాల్లో ఏపీ అగ్రగామిగా అవతరిస్తోందని తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు భూ లభ్యత, నిపుణులైన మానవ వనరులు ఉన్నాయని వివరించారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ అమ్మోనియా, గ్రీన్ హైడ్రోజన్, విశాఖ డేటా సెంటర్ ఎకోసిస్టమ్, అమరావతి క్వాంటం వ్యాలీ, ఉత్తరాంధ్రలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు వంటి కీలక అంశాలను ప్రస్తావించారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, భారత హై కమిషనర్ శిల్పక్ అంబులే పాల్గొన్నారు.

**పారిశ్రామిక వేత్తలకు పిలుపు**

అనంతరం సీఐఐ ఏపీ బిజినెస్ డెలిగేషన్ సమావేశంలో పాల్గొన్న పారిశ్రామిక వేత్తలతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. తెలుగు పారిశ్రామిక వేత్తలు ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీ యుగంలో కొత్త ఆలోచనలతో అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో విదేశీ పర్యటనల్లో పారిశ్రామిక వేత్తలను భాగస్వాములను చేస్తామని ప్రకటించారు. ఏపీలో ఉన్న అనుకూలతలను విదేశాల్లో వివరించి, రాష్ట్ర ప్రమోషన్ బాధ్యతను పారిశ్రామిక వేత్తలే తీసుకోవాలని కోరారు. మన బలాలు వివరించి విదేశీ కంపెనీలను, ఆధునిక సాంకేతికతను రాష్ట్రానికి తీసుకురావాలని సూచించారు.

**అనుకూల విధానాలు**

రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అవసరమైన భూములు, నీళ్లు, మానవ వనరులతో పాటు ఉత్తమ పాలసీలు, సహకరించే ప్రభుత్వం అందుబాటులో ఉన్నాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ నుంచి సెమీ కండక్టర్ల రంగం వరకు అన్నిటికీ బెస్ట్ పాలసీలతో సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. రాష్ట్రంలోని పారిశ్రామిక అనుకూల వాతావరణాన్ని ప్రపంచవ్యాప్తంగా బ్రాండ్ చేయాల్సిన బాధ్యత పారిశ్రామిక వేత్తలపై ఉందన్నారు. ఈ సందర్భంగా సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్ 'ఫిఫ్టీ సీక్రెట్స్ ఆఫ్ సింగపూర్స్ సక్సెస్' అనే పుస్తకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుకు బహుకరించారు.

## అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందం

మొదటిపేజీ తరువాయి

ఈ యుద్ధాన్ని ముగించేలా అమెరికా, ఇరాన్ అంగీకారం కుదుర్చుకోవడం స్వాగతించే విషయం. పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వాలను పునరుద్ధరించడం, స్వేచ్ఛా నౌకాయానం, వాణిజ్యానికి భరోసా కల్పించడంలో ఈ పరిణామం సాయపడుతుందని భారత్ విశ్వసిస్తోంది. సుస్థిరమైన తుది ఒప్పందానికి దారితీసేలా.. మిగిలిన అంశాల పైనా సానుకూల చర్చలు జరుగుతాయని విశ్వసిస్తున్నాం అని మోదీ రాసుకొచ్చారు. పశ్చిమాసియాలో యుద్ధాన్ని ముగించేలా ఇరాన్‌తో ఒప్పందం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీన్ని టెహ్రాన్ కూడా ధ్రువీకరించింది. దీనిపై స్విట్జర్లాండ్ వేదికగా జూన్ 19న ఇరుదేశాలు సంతకాలు చేయనున్నాయి. హర్మూజ్‌లో అమెరికా నౌకాదళ దిగ్బంధాన్ని తొలగించడం, ఈ జలసంధిని పూర్తిగా తెరవడం, ఇరాన్ చమురుపై ఆంక్షలు తదితర అంశాలపై ఇరుదేశాల మధ్య ఏకాభిప్రాయం కుదిరినట్లు తెలిసింది.

## బిస్కెట్లు ఇస్తానని ఆశచూపి.. మూడేళ్ల బాలికపై అత్యాచారం

మొదటిపేజీ తరువాయి

తమిళనాడులో దారుణం చోటుచేసుకుంది. లైంగిక దాడికి గురైన మూడేళ్ల చిన్నారి చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయింది. తిరువళ్లూర్‌లో జరిగిన అమానవీయ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. పోలీసులు, స్థానికులు వెల్లడించిన వివరాల ప్రకారం..

ఈ కేసులో తిరువళ్లూర్ సమీపంలోని ఇండస్ట్రియల్ ఏరియాలో నివసిస్తోన్న బిహార్ వలసకూలీని అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. బాలికకు నిందితుడు ముందే తెలిసి ఉండటంతో బిస్కెట్లు ఇస్తానని  ఆశ చూపడంతో అతడి వెంట వెళ్లిపోయిందని ప్రాథమికంగా గుర్తించారు. ఆ తర్వాత ఆ బాలిక ఒక పొద దగ్గర తీవ్ర గాయాలతో కనిపించిందని స్థానికులు చెప్పారు. తర్వాత అతడిని పట్టుకొని, పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనలో ప్రమేయం ఉందన్న అనుమానంతో స్థానికులు మరికొందరిపైనా దాడి చేశారు. ఆ చిన్నారిపై సామూహిక అత్యాచారం జరగలేదని, ఒకరి ప్రమేయం మాత్రమే ఉందని పోలీసులు చెప్పారు . ప్రస్తుతం నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఇప్పుడు చికిత్స పొందుతూ బాలిక ప్రాణాలు కోల్పోవడంతో హత్య అభియోగాలు మోపనున్నారని తెలుస్తోంది.

ఇక ఈ ఘటనపై రాష్ట్రంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఉత్తరభారతంలో ఎక్కడో జరుగుతాయని భావించే నేరాలు ఇప్పుడు టీవీకే పాలనలో నిత్యకృత్యంగా మారాయని డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ (ఖఎస్త్రుఝఅఱఅస్త్రఱ ్ఘశ్రీఱఅ) దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. మహిళలు, చిన్నారులను కాపాడటంలో సీఎం విజయ్ విఫలమవుతున్నారని ఆరోపించారు. వెంటనే తగిన చర్యలు తీసుకోకపోతే.. ప్రజలను సమీకరించి రాష్ట్ర వ్యాప్త నిరసనలు చేపట్టేందుకు డీఎంకే ఏమాత్రం వెనకాడదని హెచ్చరించారు. ఇటీవల తిరుచ్చి ఈస్ట్ నియోజకవర్గ పరిధిలో 14ఏళ్ల బాలికను అపహరించిన ఓ కారు డ్రైవర్ ఆమెపై అత్యాచారానికి పాల్పడిన ఘటన కలకలం సృష్టించింది. ఈ వరుస ఘటనలతో విజయ్ ప్రభుత్వంపై ఒత్తిడి వస్తోంది.

## సంక్షేమ రంగాల్లో అపూర్వ ప్రగతి

మొదటిపేజీ తరువాయి

అంగన్‌వాడీ వ్యవస్థ బలోపేతానికి 11 వేల మంది టీచర్లు, ఆయాలను నియమించామని చెప్పారు. రూ.100 కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు రూ.72 కోట్లతో 5జీ స్మార్ట్‌ఫోన్లు పంపిణీ చేశామన్నారు. మహిళల భద్రత కోసం 26 జిల్లాల్లో వన్ స్టాప్ సెంటర్లు పనిచేస్తున్నాయని, గత రెండేళ్లలో 3,393 బాల్య వివాహాలను అడ్డుకున్నామని తెలిపారు. మాతా శిశు సంరక్షణలో భాగంగా ప్రసవాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వివరించారు.

**గిరిజనాభివృద్ధికి చర్యలు**

గిరిజన ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా 2,715 గిరిజన విద్యాసంస్థల ద్వారా నాణ్యమైన విద్య అందిస్తున్నామని మంత్రి తెలిపారు. విద్యార్థులకు అవసరమైన నోట్‌బుక్స్, దుప్పట్లు, స్టేషనరీ పంపిణీ చేశామన్నారు. గిరిజన ప్రాంతాల్లో సికిల్ సెల్ అనీమియా నియంత్రణకు పరీక్షలు నిర్వహిస్తూ విశాఖలో ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చామన్నారు. రవాణా సౌకర్యాలు మెరుగుపరిచి డోలీ మోతలకు ముగింపు పలకడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గిరిజన రైతుల ఆర్థిక సాధికారత కోసం 2.26 లక్షల ఎకరాల్లో కాఫీ, మిరియాలు, పసుపు సాగును ప్రోత్సహిస్తూ మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా సహా ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి సాగును అరికట్టేందుకు ఈగల్ బృందాలతో కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

**రిజర్వేషన్ల ప్రకారమే భర్తీ**

ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియ పూర్తిగా రాజ్యాంగబద్ధ రిజర్వేషన్ల ప్రకారమే పారదర్శకంగా జరిగిందని మంత్రి సంధ్యారాణి స్పష్టం చేశారు. నిబంధనల మేరకే 16,500 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశామన్నారు. మారుమూల ప్రాంతాల్లోని చెంచు తదితర గిరిజన కుటుంబాలకు రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, పెన్షన్లు అందిస్తున్నట్లు వివరించారు. అటవీ అనుమతులు సాధించి మరీ గిరిజన గ్రామాలకు రహదారుల నిర్మాణం చేపడుతున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతి అర్హ కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందిస్తూ ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో నెరవేరుస్తుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల అధికారులు ముఖేష్ కుమార్ నాయక్, సూర్యకుమారి, వేణుగోపాల రెడ్డి, సదా భార్గవి పాల్గొన్నారు.

## ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేసింది

మొదటిపేజీ తరువాయి

గత వైసీపీ ప్రభుత్వం తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపిందని విమర్శించారు. కూటమి పాలనలో ఇప్పటివరకు విద్యుత్ చార్జీలు పెంచలేదని, రాబోయే మూడేళ్లలో కూడా చార్జీల పెంపు ఉండదని స్పష్టం చేశారు.

**సంక్షేమ పథకాల ప్రగతి**

రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ల కోసమే ఏడాదికి రూ.33 వేల కోట్లను వెచ్చిస్తోందని, దేశంలో ఏ రాష్ట్రం కూడా ఈ స్థాయిలో ఖర్చు చేయడం లేదని మంత్రి తెలిపారు. తల్లికి వందనం కింద రూ.10 వేల కోట్లు, అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు రూ.8,900 కోట్లకు పైగా ఆర్థిక సహాయం అందించామని గుర్తు చేశారు. విద్యా వ్యవస్థ బలోపేతానికి మెగా డీఎస్సీ ద్వారా 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశామని, దీనిపై ప్రతిపక్షాల ఆరోపణలు నిరాధారమని పేర్కొన్నారు. మహిళల కోసం ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని వివరించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే అమరావతి, పోలవరం పనులు నిలిచిపోయాయని ఆరోపించారు.

**పల్నాడు పారిశ్రామిక హబ్**

రాయలసీమతో పాటు పల్నాడు ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. పల్నాడులో రెండు సీబీజీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని, ఈ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్ది యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వెల్లడించారు. ప్రజలకు అవసరమైనవన్నీ చేయడానికి ఎన్డీయే ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. త్వరలోనే కొత్త పెన్షన్లతో పాటు అర్హులైన వారందరికీ ఇళ్లు కూడా మంజూరు చేస్తామని ప్రకటించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

## తెలంగాణ అమరవీరులను గుర్తించేందుకు 12 ఏళ్లు సరిపోలేదా?: పవన్

మొదటిపేజీ తరువాయి

"నాకు స్ఫూర్తినిచ్చిన నేల తెలంగాణ. ప్రత్యేక రాష్ట్రం కోసం 1200 మంది అమరులయ్యారు. ఒక నేల కోసం ఇంతలా ఆత్మబలిదానాలు చేసుకుంటారా? అనిపించింది. అందుకే వారంటే నాకు గౌరవం. యువతను బలిచేసి నాయకులు గద్దెనెక్కారు. అమరవీరులను గుర్తించేందుకు 12 ఏళ్లు సరిపోలేదా?ఏ ఆశయాల కోసం తెలంగాణ వచ్చిందో.. దానికోసం జనసేన తన వంతు కృషి చేస్తుందని మనస్ఫూర్తిగా మాటిస్తున్నా. పార్టీకి మంచి భవిష్యత్తు ఉంటుంది.. నేతలు, కార్యకర్తలు నిలబడాలి" అని పవన్ అన్నారు.

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికతో ప్రజలకు చేరువయ్యాం

మొదటిపేజీ తరువాయి



ప్రభుత్వ ఆదేశాలను పాటించని అధికారులను ఉపేక్షించవద్దని హెచ్చరించారు. ఇప్పటికీ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ భవనాలు లేని గ్రామాలుంటే.. వెంటనే ఆ జాబితాను సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ అధికారులను సీఎం ఆదేశించారు. అక్కడ కొత్తగా గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలను కూడా చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలన్నారు. అన్ని పాఠశాలల భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. విద్యా, వైద్య విభాగాల్లో అన్ని స్థాయిల్లో ఫేషియల్ రికగ్నిషన్ విధానం అమలు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పాఠశాలల నుంచి కాలేజీల వరకు, పీహెచ్ సీ నుంచి ఉస్మానియా, గాంధీ ఆసుపత్రి వరకు ఉద్యోగులందరికీ ఇదే అటెండన్స్ విధానం పాటించాలన్నారు. రాష్ట్రస్థాయిలో 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై సమీక్ష నిర్వహించినట్లే.. జిల్లాల వారీగా వెంటనే ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై వెంటనే సమీక్ష జరపాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమీక్షలకు రాష్ట్ర స్థాయి నుంచి ప్రతి జిల్లాకో సీనియర్ ఐఏఎస్ అధికారిని స్పెషల్ ఆఫీసర్ గా నియమించి, ఆ జిల్లాకు పంపించాలని చెప్పారు. స్పెషలాఫీసర్ ఆ జిల్లా కలెక్టర్ కలిసి అన్ని విభాగాల్లో 99 రోజుల పాటు జరిగిన ప్రత్యేక కార్యక్రమాలు, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, వివిధ పథకాలపై వచ్చిన స్పందనలన్నింటినీ సమీక్షించాలని ఆదేశించారు. జిల్లాల వారీగా ఈ ప్రగతి నివేదికలను విడుదల చేయాలని చెప్పారు. జిల్లాలతో పాటు నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాల వారీగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందుకున్న లబ్ధిదారులు, ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వీటిని డ్యాష్ బోర్డులో అందుబాటులో ఉంచాలని చెప్పారు. తాను ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత జిల్లాల పర్యటనలు, ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై సీఎం అధికారులను ఆరా తీశారు. నియోజకవర్గాల వారీగా ముఖ్యమంత్రి హామీల పురోగతిపై నివేదిక ఇవ్వాలని ప్లానింగ్ విభాగాన్ని ఆదేశించారు. ˆరాజ్యసభ ఎంపీ వేంనరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ సీవీ ఆనంద్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రితో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నివారణకు చర్యలు

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో బాల్య వివాహాల నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. మహిళా, శిశు సంక్షేమ శాఖ – తరుణి స్వచ్ఛంద సంస్థ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ కార్యక్రమం మంత్రి సీతక్క సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. 'బాల్య వివాహం– బతుకు ఆగం' అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించామని మంత్రి సీతక్క తెలిపారు. బాల్య వివాహాలు, మైనర్ బాలికల గర్భధారణలను నివారించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ఒప్పందం ద్వారా గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రజల్లో చైతన్యం కల్పించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా బాల్య వివాహాల వల్ల బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై కలిగే ప్రతికూల ప్రభావాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. అంగన్‌వాడీ సిబ్బంది, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. బాల్య వివాహాల గుర్తింపు, నివారణ, చట్టపరమైన చర్యలపై వారికి అవసరమైన మార్గదర్శకాలు అందిస్తామని తెలిపారు. అదే విధంగా సోషల్ మీడియా, డిజిటల్ వేదికలు, ప్రచార సామగ్రి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం చేపడతామని చెప్పారు. బాలికల విద్య కొనసాగింపు, ఆరోగ్య సంరక్షణ, భద్రత, స్వయం సాధికారత అంశాలకు ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. బాల్య వివాహాల నిర్మూలన కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, సమాజం మొత్తం కలిసి ముందుకు రావాల్సిన అవసరం ఉందని మంత్రి సీతక్క సూచించారు. ప్రతి బాలిక తన విద్యను పూర్తి చేసుకుని, స్వయం నిర్ణయాలు తీసుకునే స్థాయికి చేరుకోవాలంటే బాల్య వివాహాలకు పూర్తిగా ముగింపు పలకాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బాల్య వివాహాల నిర్మూలన దిశగా ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు కలిసి పనిచేస్తేనే శాశ్వత ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణలో బాల్య వివాహాల నివారణకు మరింత బలమైన వ్యవస్థ ఏర్పడుతుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## పార్టీ కంటే దేశ సమగ్రతకే ప్రాధాన్యం: పవన్ కల్యాణ్

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: జనసేన ప్రారంభించినప్పుడు దేశ సమగ్రత, శ్రేయస్సు తప్ప.. తనకు ఏ ఆలోచనా లేదని ఆ పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. పార్టీ స్థాపించినప్పుడు అధికారం వస్తుందో, రాదో కూడా తెలియదన్నారు. 'జాతీయ సమగ్రత కోసం సేన ప్రస్థానం' పేరిట దిల్లీలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. పార్టీ స్థాపించి 12 ఏళ్లు పూర్తయిందని, ఈ ప్రయాణంలో చాలా పోరాటాలు చేశామని, పరాజయాలు ఎదుర్కొన్నామని చెప్పారు.

"మారుతున్న సామాజిక, రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా 7 ప్రాథమిక సూత్రాలను వదల్లేదు. నిర్దిష్ట ఆచరణాత్మక విధానంతో 21 ఎమ్మెల్యే స్థానాలు, 3 ఎంపీ స్థానాలను సాధించాం. లక్ష మంది సభ్యత్వంతో ప్రారంభమైన పార్టీకి.. 20 లక్షలకుపైగా సభ్యత్వాలు వచ్చాయి. ఇటీవల కాలంలో అన్ని ప్రాంతాల నుంచి వేల మంది పార్టీలో చేరుతున్నారు. పార్టీ ప్రయోజనాల కంటే.. దేశ సమగ్రతకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నాం. దేశ స్ఫూర్తిని కాపాడుకోవడం ఒక రోజుతో అయ్యే పని కాదు. దేశ స్ఫూర్తిని ప్రతితరం ముందుకు తీసుకెళ్లాలి.

తెలంగాణ ఏర్పాటుకు ఏనాడూ జనసేన అడ్డు చెప్పలేదు. 2014లో ఏపీని విభజించిన తీరును చూసి మాత్రమే ఆవేదన వ్యక్తం చేశాం. విభజన విషయంలో కాంగ్రెస్ వ్యవహరించిన తీరు.. అసంతృప్తిని, అశాంతిని సృష్టించింది. అప్పటి నుంచి ఇప్పటికీ వారి ధోరణి మారలేదు. జనసేన సభకు అనుమతివ్వకుండా అడ్డుకోవడమే అందుకు ఉదాహరణ. దిల్లీ మెడలు వంచుతాం.. తడాఖా చూపిస్తామంటూ చాలామంది పెద్దలు మాటలు చెబుతారు. వాస్తవానికి అలాంటి

# ఎల్కతుర్తి బీసీ కాలనీలో ఫ్రీ ప్రైమరీ స్కూల్ ఘనంగా ప్రారంభం

- విద్యాభివృద్ధికి ప్రాథమిక విద్య ఎంతో కీలకం:ఎంఈవో సత్యనారాయణ
- ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం: సర్పంచ్ లావణ్య



**ఎల్కతుర్తి, జూన్ 15: (జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బీసీ కాలనీలో సోమవారం ఫ్రీ ప్రైమరీ సెంటర్‌ను ఘనంగా ప్రారంభించారు. మండల విద్యాధికారి (ఎంఈవో) చదువుల సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ లావణ్య సంయుక్తంగా రిబ్బన్ కట్ చేసి కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఎంఈవో చదువుల సత్యనారాయణ, చిన్నారుల విద్యాభివృద్ధికి ప్రాథమిక విద్య ఎంతో కీలకమని అన్నారు. ఫ్రీ ప్రైమరీ కేంద్రంలో పిల్లలకు ఆటపాటలు, కథలు, సృజనాత్మక కార్యకలాపాల ద్వారా బోధన అందిస్తారని తెలిపారు. చిన్న వయస్సు నుంచే విద్యపై ఆసక్తి పెంపొందించేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు.గ్రామంలోని తల్లిదండ్రులు తమ పిల్లలను ఫ్రీ ప్రైమరీ కేంద్రానికి పంపించి వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని ఆయన సూచించారు. విద్యతో పాటు పిల్లల మానసిక, శారీరక వికాసానికి అవసరమైన అన్ని చర్యలు కేంద్రంలో అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.సర్పంచ్ లావణ్య మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ సహకరిస్తుందని చెప్పారు.విద్యార్థుల హాజరు పెరగడంతో పాటు వారి ప్రతిభను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ మాట్లాడుతూ, చిన్నారులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో బోధన అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.పిల్లలు ఆనందంగా నేర్చుకునే విధంగా విద్యా కార్యక్రమాలు రూపొందించామని చెప్పారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావణ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ, సీఆర్పీ రాజు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఫ్రీ ప్రైమరీ సెంటర్ ప్రారంభంతో గ్రామంలోని చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక విద్య అందుబాటులోకి రావడంతో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. విద్యారంగ అభివృద్ధికి ఈ కేంద్రం ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టం తేవాలి.






- రైట్ టు ఇన్ఫర్మేషన్ ఆక్టివిస్ట్ సొసైటీ (ఆర్టిఐఏఎస్)-రాష్ట్ర అధ్యక్షులు డా,, కొర్ర. కిషన్ నాయక్

**రంగారెడ్డి జిల్లా న్యూస్ (జూన్ 15)జనసముద్రం**
రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరిగిపోతున్న ప్రైవేట్ పాఠశాలల ఫీజులను అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణమే "ఫీజుల నియంత్రణ చట్టం" తీసుకురావాలని ఆర్టిఐఏఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా,, కొర్ర. కిషన్ నాయక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.విద్యా వ్యాపారమే పరమావధిగా సాగుతున్న ప్రైవేట్ విద్యాసంస్థల ధనదాహానికి సామాన్య, మధ్యతరగతి తల్లిదండ్రులు బలైపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డా,, కొర్ర. కిషన్ నాయక్ మాట్లాడుతూ... ఫీజుల పేరుతో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నాయని మండిపడ్డారు.విద్యా ప్రమాణాలను పెంచడం పక్కన పెట్టి,కేవలం లాభార్జనే ధ్యేయంగా విద్యాసంస్థలను నడుపుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా, విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల ప్రాంగణాల్లోనే పాఠ్యపుస్తకాలు,నోట్‌బుక్స్,టై,బెల్ట్,మరియు యూనిఫామ్‌లను విక్రయిస్తూ ప్రైవేట్ యాజమాన్యాలు దోపిడీకి తెరలేపుతున్నాయని మండిపడ్డారు.బయట మార్కెట్ కంటే రెట్టింపు ధరలకు ఈ వస్తువులను పాఠశాలల్లోనే కొనాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకురావడం అన్యాయం అని అన్నారు.కళ్ళ ముందే ఇంతటి దోపిడీ జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక ఉన్న అంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు.ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులను క్రమబద్ధీకరించడానికి తక్షణమే ఒక బలమైన ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి.నిబంధనలు ఉల్లంఘించి స్కూల్ క్యాంపస్‌లలో పుస్తకాలు,యూనిఫామ్‌లు విక్రయిస్తున్న విద్యాసంస్థలపై అధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి.ప్రతి పాఠశాలలో ఫీజుల వివరాలను,నిబంధనలను పారదర్శకంగా బోర్డులపై ప్రదర్శించేలా చూడాలి.సామాన్యుడికి విద్యను దూరం చేస్తున్న ఇటువంటి వ్యాపార ధోరణిపై విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి,తనిఖీలు చేపట్టాలని సూచించారు.

# కేపీహెచ్‌బీ కాలనీలో ఘనంగా మందలపు సాయిబాబు చౌదరి జన్మదిన వేడుకలు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూన్ 16**



కూకట్పల్లి కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజామనిషి, సామాజిక సేవకులు మందాలపు సాయిబాబు చౌదరి 51వ జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు, అనుచరులు, మిత్రులు మరియు స్థానిక ప్రజల సమక్షంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.
ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో కేక్ కట్ చేసి, పుష్పగుచ్ఛాలు, గజమాలలతో సన్మానించారు. బాణాసంచా కాల్చి, నినాదాలతో జన్మదిన వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించారు.
పలువురు వక్తలు మాట్లాడుతూ మందాలపు సాయిబాబు చౌదరి గత 25 సంవత్సరాలుగా ప్రజల మధ్య ఉంటూ ప్రజా సేవకు అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. కరోనా కాలంలో నిత్యావసర సరుకుల పంపిణీ, వరదలు మరియు ఇతర ప్రకృతి విపత్తుల సమయంలో సహాయక చర్యలు, పేదలకు వైద్య సహాయం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ స్వయంగా మందలపు సాయిబాబు చౌదరి కి బొకే అందజేసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, మందాలపు మందాలపు సాయిబాబు చౌదరి ప్రజల కోసం నిరంతరం సేవ చేస్తున్న నాయకుడు. రాబోయే రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, ఇంకా ఎక్కువ సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు మరింత చేరువ కావాలని కోరుకుంటున్నాను. సమాజానికి ఆయన చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమైనవి అని పేర్కొన్నారు. అలాగే ఆయనకు ఆశీర్వాదాలు అందజేస్తూ, ఆయురారోగ్యాలతో నిండి ప్రజాసేవలో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.
అనంతరం అభిమానులు, మిత్రులు, ప్రజాప్రతినిధులు మరియు వివిధ సంఘాల నాయకులు మందాలపు సాయిబాబు చౌదరి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు. వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ముగిశాయి.

# జర్నలిస్టుల సంక్షేమమే ఐజేయు ధ్యేయం

- యూనియన్ సభ్యులందరికీ ఇన్సూరెన్స్ పాలసీ
- టి యు డబ్ల్యూ జే ఐజేయు అధ్యక్ష కార్యదర్శులు డా బూరం సంజీవ్ మహమ్మద్ అజీమ్.




**కోరుట్ల నియోజకవర్గం జన సముద్రం న్యూస్ మొహమ్మద్ అఫ్రోజ్ జూన్ 15: మెట్ పల్లి :**
టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ యూనియన్ సభ్యులందరికీ ఇన్సూరెన్స్ పాలసీ చేయించమని టీ యు డబ్ల్యూ జే ఐజేయు మెట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు డా బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ అన్నారు.సోమవారం రోజున మెట్ పల్లి ప్రెస్ క్లబ్ జర్నలిస్టులందరికీ ఇన్సూరెన్స్ పాలసీ చేయించిన సందర్భంగా అధ్యక కార్యదర్శులు డా బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ లు మాట్లాడుతూ... జర్నలిస్టుల వృత్తిపరమైన ఒత్తిడి కారణంగా అనారోగ్యానికి గురవడమే కాకుండా కొంతమంది జర్నలిస్టులు మృతి చెందిన సంఘటనలు కూడా ఇటీవల చోటు చేసుకున్నాయన్నారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులు, వారి కుటుంబాల కోసం ఆరోగ్య భీమా, జీవిత బీమా సౌకర్యం కల్పించే అంశాన్ని ప్రథమ ప్రాధాన్యతగా గుర్తించి ఆ దిశగా ఐజేయు సభ్యులందరికీ ఇన్సూరెన్స్ పాలసీ చేయించమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జంగం విజయ్, మహమ్మద్ అఫ్రోజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా, బాసెట్టి హరీష్, గౌరవ సలహాదారులు దాసం కిషన్, క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుండ్ర శశికాంత్ రెడ్డి, పింజర్ శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్,రఫీ ఉల్లా, సోహెల్, హైమద్, ముత్యాల రమేష్, బొల్లం రాజు, మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ సభ్యులు ఆదిల్ పాషా, రమణ, ఏసమేని గణేష్, శశి కుమారు, అమ్ముల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆజ్ఞతో ప్రారంభమైన ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాలు

- మేళతాళాల నడుమ ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమాలు
- భక్తుల సమక్షంలో తొలి రోజు ధార్మిక వేడుకలు
- యాగశాల ప్రవేశంతో ప్రారంభమైన మూడు రోజుల మహోత్సవం
- జలాధివాసంతో ముగిసిన ధ్వజస్తంభ ప్రతిష్ఠ తొలి రోజు కార్యక్రమాలు
- ప్రత్యేక పూజలు, హోమాలతో ఆలయంలో ఆధ్యాత్మిక సందడి
- ధ్వజస్తంభ ప్రతిష్ఠకు భారీ ఏర్పాట్లు
- ప్రముఖుల పాల్గొనికతో వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ
- ఆలయంలో మూడు రోజుల ధార్మిక ఉత్సవాలకు శ్రీకారం





**ఎల్కతుర్తి జూన్ 15(జనసముద్రం)**
వరంగల్ మహానగరంలోని ఆలయంలో మూడు రోజులపాటు నిర్వహించనున్న ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దాతలు జారతి వెంకటేశ్వర్లు, గోపాల విజయకుమార్, పుప్పాల శివశంకర్, మూల రాంమూర్తి, బొమ్మగాని కృష్ణమూర్తి, పురం సతీష్ కుమార్‌లు మేళతాళాలతో ఆలయానికి చేరుకుని అమ్మవారి ఆజ్ఞ స్వీకరించారు.అనంతరం పూర్వాంగ విధులు నిర్వహించి యాగశాల ప్రవేశం చేశారు. సర్వతోభద్ర మండలం సహా వివిధ మండలాలను రచించి దేవతాహ్వానం జరిపారు.తదుపరి మూలమంత్రానుష్ఠాన హోమాలు, కుటీర హోమం నిర్వహించి జలాధివాసంతో తొలి రోజు కార్యక్రమాలను ముగించినట్లు ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ హరివెంకటరామ ప్రసాద్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ధ్వజస్తంభ ప్రతిష్ఠకు అవసరమైన అన్ని ఏర్పాట్లను కార్యనిర్వహణాధికారి రామల సునీత పర్యవేక్షించారు.కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ డాక్టర్ బి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, కటకం రాములు, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, మోతుకూరి మయూరి రామేశ్వర్ రావు, గాండ్ల స్రవంతి, తొగరు క్రాంతికుమార్, అనంతుల శ్రీనివాస్‌తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వనమహోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

- సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్

**వెల్దండ,జూన్,16(జనసముద్రం న్యూస్)**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలోని భూధర్పేట ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద అధికారులు, నాయకులతో కలిసి వనమహోత్సవం కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్త ప్రాణుల జీవన మనుగడకు చెట్లే ఆధారం అన్నారు. భవిష్యత్ తరాలకు ఇబ్బందులు రాకుండా ఉండాలి అంటే మనిషికి ఒక మొక్క నాటడంతో పాటు మొక్కలను సంరక్షిస్తూ పెంపకాల బాధ్యతలను తీసుకోవాలన్నారు. ప్రజల మనుగడకు చెట్లు ఉండాలి కాబట్టి ప్రభుత్వం రోడ్ల వెంబడి కానీ ఊర్లలో కానీ పండ్ల చెట్లు, వేప చెట్లు ఎక్కువగా పెంచేలా చూడాలన్నారు.కార్యదర్శి గిరి, సత్యనారాయణ, వార్డు సభ్యులు పసునోజు వాణి పురుషోత్తం, ముదికొండ కవిత రమేష్, నాయకులు చిమ్ముల తిరుపతి రెడ్డి, వెంకట్, ఎన్ఆర్జిఎస్ మెట్ మంజుల, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల అక్రమ ఫీజుల దోపిడీని వెంటనే అరికట్టాలి...

- విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేత..

**మిర్యాలగూడ పట్టణం.జూన్ 15.(జనసముద్రం న్యూస్):**



మిర్యాలగూడ పట్టణం మరియు పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలలలో విద్యా హక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తూ నోటు పుస్తకాలు మరియు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ లు అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి బలవంతంగా అక్రమ ఫీజులు వసూలు చేయడం నిరసిస్తూ బీసీ విద్యార్థి సంఘం మరియు ఎస్సీ,ఎస్టీ విద్యార్థి సంఘం మాల మహానాడు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు,ఇట్టి సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జిడయ్య యాదవ్ మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమైన రోజునే ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అక్రమాలకు తెర లేపడం విద్యా హక్కు చట్టాన్ని ఉల్లంఘించడం ఇంతకన్నా దుర్మార్గం ఇంకెక్కడ ఉంటుందని అన్నారు,మిర్యాలగూడ పట్టణం మరియు పరిసర ప్రాంతాలలో అనేక ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థులు పాఠశాలలో అడ్మిషన్ పొందడానికి సుమారు 3000 నుండి 5వేల రూపాయల వరకు వసూలు చేయడం మరియు మా స్కూల్లోనే నోట్ బుక్స్ పాఠ్య పుస్తకాలు యూనిఫాం కొనాలి అని యాజమాన్యాలు డిమాండ్ చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు,ప్రైవేటు పాఠశాలల అక్రమ ఆగడాలు జరుగుతున్న క్రమంలో విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వహించడం తగదని తక్షణమే ప్రైవేటు పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు తనిఖీలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని కోరినట్లు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్,మాల మహానాడు విద్యార్థి విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్,మాల మహానాడు మిర్యాలగూడ యువజన విభాగం అధ్యక్షులు బైరం క్రాంతి కుమార్,బైరం లక్ష్మీనారాయణ,బీసీ సంఘం నాయకులు చిలకల శ్రీనివాస్ యాదవ్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శివ శంకర మహామాయ దేవాలయంలో విశేష పూజలు...

**ఉప్పల్ నియోజకవర్గం జన సముద్రం దినపత్రిక జూన్ 15: -**





ఉప్పల్ నియోజకవర్గంలోని శ్రీ శివ శంకర మహా మాయి దేవాలయం, ఉప్పల్ లోఅధిక జేష్ఠ మాస అమావాస్య సందర్భంగా అమ్మవారి విశేష పూజలు, అన్న ప్రసాద వితరణ జరిగింది,ఈ కార్యక్రమం లో దేవాలయ సభ్యులు ఉప్పోజి బలవంత చారి, శ్రీను,మధు,,పవన్,చోల్లేటి ,శ్రీధర చారి పాలేర్ల గోపి,పాలకూర్న శ్రీను, తీగ విట్టల్ రావు, శామీర్ పేట హనుమంత్ రెడ్డి,మందుముల అంజిరెడ్డి,మామిళ్ళ మల్లేష్,కృష్ణరెడ్డి,గొంది ప్రశాంత్ రెడ్డి, జగన్,నర్సింహా రెడ్డి,అభిరామ్,గుమిడెల్లి నర్సింగ్ రావు, బూతుకూరి సాయి కుమార్ గౌడ్,నవీన్,ముదుగొండ రావి,,ప్రవీణ్ రెడ్డి,నర్సింహా రావు,కొత్తకొండ రమేష్,తురాయి దాస్,మహేష్,జగన్,బిక్షపతి,రామ్ ప్రకాష్,గోపి చారి,పసుపు నేటి రమేష్,వెంకటయ్య,కుమార్,భాస్కర్ చారి,నవీన్ గౌడ్,రాజు,సందీప్,మహేష్ కుమార్,ప్రశాంత్ కుమార్,పవన్ కుమార్,భవాని శంకర్,సంతోష్ కుమార్,లక్ష్మణ్,సంతోష్ కుమార్,బంటి,శ్రీను,శ్రీనివాస్ గౌడ్,గణేష్ గౌడ్,యది గౌడ్,వెంకటేష్,తదితర భక్తులు పాల్గొన్నారు.

# ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు బట్టి విక్రమార్క గారి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**జనసముద్రంన్యూస్ జూన్ 15 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**



భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఈ సందర్భంగా డాక్టర్ వెంకటరావు
మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, రత్నం రమాకాంత్, నర్రా రాము, అరికెల్ల తిరుపతి రావు, భీమవరపు వెంకటరెడ్డి, తాళ్ళపల్లి రమేష్ గౌడ్, బండారు నాగేశ్వరరావు, మామిడి పుల్లారావు, రసమళ్ళ రాము యూత్ నాయకులు గాడి విజయ్,జమిర్ మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రయత్నాన్ని విరమించుకోవాలి..

**సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం..**

**దామరచర్ల మండలం.జూన్ 15.(జనసముద్రం న్యూస్):**




యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ ప్రయత్నాలు మానుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం డిమాండ్ చేశారు,మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ యాదాద్రి పవర్ ప్లాంట్ లోని స్టేజి 1,2 యూనిట్లకు సంబంధించి ఆపరేషన్,మెయింటెనెన్స్,మెకానికల్,ఎలక్ట్రిక్ పనులను ఉద్యోగుల కొరతను సాకుగా చూపిస్తూ రానున్న మూడు సంవత్సరాల కాలానికి గాను ప్రైవేట్ కాంట్రాక్టర్లు అప్పగించేందుకు వీలుగా టెండర్లను ఆహ్వానించి ఈనెల 12 తేదీ నుంచి 29వ తేదీ వరకు టెండర్ల గడువు ప్రకటన చేయడం తగదని విద్యుత్ సమస్యతో సతమతమవుతున్న తెలంగాణకు మిగులు విద్యుత్ రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుమారు 35 వేల కోట్ల భారీ వ్యయంతో యాదాద్రి పవర్ ప్లాంట్ ను ప్రారంభించగా 80 శాతం పనులు పూర్తి కాగ ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మిగిలిన పనులను పూర్తిచేసి మొత్తం 4 యూనిట్లను ప్రారంభించారని ఒక్కొక్క యూనిట్ నుంచి ఎనిమిది వందల మెగావాట్ల చొప్పున నాలుగు యూనిట్ల ద్వారా 3200 మెగావాట్ల విద్యుత్ అందించే సామర్థ్యాన్ని సాధించింది,దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ ప్లాంటును ప్రైవేటు పరం చేయడంపై సిఐటియు తరుపున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నమని పవర్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్లాంట్ ప్రభావిత గ్రామాల యువకులు నిర్వాసితులు ఇప్పటికే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టారని వీరి ఆందోళనకి సిఐటియు నల్గొండ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతుని ప్రకటిస్తున్నామని ప్లాంట్ నిర్వహణకు 4,000 మంది సిబ్బంది అవసరం ఉండగా 1262 మంది మాత్రమే పనిచేస్తున్నారని దీంతో ఉత్పత్తికి తీవ్ర ఆటంకం కలుగుతుందన్నారు,విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమై రెండేళ్లు గడుస్తున్న అవసరమైన ఉద్యోగాలు నియమించడంలో ఆలస్యం అవుతుందని భూనిర్వాసితులకు 300 మందికి మాత్రమే ఉద్యోగాలు కల్పించి స్థానికంగా 2000 మందికి ఉపాధి కల్పిస్తామన్న మాటలు ఇప్పటికీ అమలు చేయలేదని ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించకపోగా ప్లాంట్ ను ప్రైవేటికరించే ప్రయత్నాలను ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో ప్రజలందరినీ సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.ఇట్టి సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్లు గౌతమ్ రెడ్డి,జిల్లా సహాయ కార్యదర్శి రవి నాయక్,సిఐటియు మండల కన్వీనర్ దయానంద్,రైతు సంఘం జిల్లా నాయకులు వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్,కేటీఆర్ ను తిట్టడమే రేవంత్ రెడ్డి అజెండా

**•ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్**




రేవంత్ రెడ్డికి మాటలు ఎక్కువ అని కేసీఆర్,కేటీఆర్ ను తిట్టడమే రేవంత్ రెడ్డి అజెండాఅని ఆగ్రహం వ్యక్తం చేశారు రేవంత్ రెడ్డి మూర్ఖుడుఅని చెప్పారు ఫ్యూచర్,ఫ్యూచర్,రేర్ పైన అవగాహన రేవంత్ రెడ్డికి లేదుదీనిపై రేవంత్ రెడ్డి చర్చకు సిద్ధంగా ఉన్నారా...?2009 నుంచి కాంగ్రెస్ అసమర్థత వలనే మెట్రో రైల్ ఆలస్యం అయింద ని చారిత్రక కట్టడాలను కాపాడుతూనే కేసీఆర్ మెట్రో ఫేజ్ 1 ను పూర్తి చేశారుమెట్రోను రేవంత్ రెడ్డి మట్టిలో కలిపార ని మండిపడ్డారు 30 వేల కోట్ల మెట్రో ఆస్తులను 15 వేల కోట్లకు తెచ్చానని సీఎం రేవంత్ రెడ్డి గొప్పలు చెప్పుకుంటున్నారుమెట్రో ఆస్తులను తన బినామీలకు కట్టబెట్టాలని రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నార ని వెల్లడించారు రేవంత్ రెడ్డి ఎవైనా ఎల్ అండ్ టీ కంపెనీకి అల్లుడా...? 30 వేల కోట్ల ఆస్తి ని 15 వేలకు దక్కించుకోవడానికి ?రేవంత్ రెడ్డి అన్ని ప్రభుత్వ వ్యవస్థల్లో దందాలు చేస్తున్నారుమెట్రో రైల్ కొనుగోలు వ్యవహారం పెద్ద కుంభకోణంఅని చెప్పారు మెట్రో రైల్ కొనుగోలు వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలిమెట్రోలో 13 వేల కోట్ల అప్పును తెలంగాణ ప్రజలపై రుద్దుతున్నార ని మెట్రో రైల్ సి.ఎఫ్.ఓ ను బెదిరించిన చరిత్ర రేవంత్ రెడ్డిది హైటెక్ సిటీ టూ శంషాబాద్ మెట్రో రైల్ ను రేవంత్ రెడ్డి ఎందుకు రద్దు చేశార ని అన్నారు రేవంత్ రెడ్డి వలన పెట్టుబడి దారులు హైదరాబాద్ రావాలంటే భయపడుతున్నారురేవంత్ రెడ్డి తనపై కమీషన్ వేసుకోవాల ని మెట్రో ఫేజ్ 2 ను కిషన్ రెడ్డి అడ్డుకుంటే సీఎం రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నారుఇప్పటికే 71 సార్లు రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్ళార ని గుర్తు చేశారు బీజేపీ సిఎంలు కలవనన్ని సార్లు రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి మోదీని కలిశార ని ...మోదీ ని ఎప్పుడైనా మెట్రో పై రేవంత్ నిలదీశారా ?...తన బినామీలకు రేవంత్ మెట్రో ఆస్తులను కట్టబెట్టే కుట్ర చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి .దాని పై విచారణ జరగాలి 8 మంది కాంగ్రెస్ లోక్ సభ సభ్యులు,4 రాజ్యసభ సభ్యులు ఏం చేస్తున్నార ని అన్నారు పక్క రాష్ట్ర ముఖ్యమంత్రితో అపాయింట్మెంట్ రాదు,స్వంత రాష్ట్ర కేంద్ర మంత్రితో ప్రాజెక్టు తీసుకురాలేని స్థితిలో రేవంత్ రెడ్డి అన్నారురాష్ట్రంలో కాంగ్రెస్,బీజేపీ ఒక్కటేమోదీ,అమిత్ షా కు రేవంత్ రెడ్డి సరెండర్ అయ్యార ని ఆరోపించారు కాంగ్రెస్ అధిష్టానం రేవంత్ రెడ్డిని హిమంత బిశ్వ శర్మలాగా చూస్తుందిరేవంత్ రెడ్డికి చేతనైతే మోదీ ఇంటి ముందు ధర్నా చేయాల ని తెలిపారు కేసీఆర్ ఫోటో పెట్టుకుని రోజు రేవంత్ రెడ్డి భజన చేయాల ని మోదీని ప్రస్నం చేసుకుని ఓటుకు నోటు కేసులో తప్పించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నార ని అన్నారు

# "పోల్స్ అండ్ లైన్స్ స్పెషల్ డ్రైవ్" -- "Walk Along The Line" కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన సీఎండీ జితేష్ వి. పాటిల్



వర్షాకాలంలో నిరంతరాయ, నాణ్యమైన విద్యుత్ సరఫరా లక్ష్యంగా టీజీఎస్పీడీసీఎల్ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన "పోల్స్ అండ్ లైన్స్ స్పెషల్ డ్రైవ్ -- వాక్ అలాంగ్ ది లైన్" కార్యక్రమంలో భాగంగా నేడు టీజీఎస్పీడీసీఎల్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్ గారు కోర్ అర్బన్ రీజియన్ ఏకానమీ (జఖ=జు) పరిధిలో క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 9:30 గంటలకు సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలోని తిరుమలగిరి 33/11 కేవీ సబ్‌స్టేషన్ నుండి వెలువడే 11 కేవీ వేణుగోపాల్ నగర్ ఫీడర్‌పై "వాక్ అలాంగ్ ది లైన్" కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఫీడర్ వెంబడి పాదయాత్ర చేస్తూ విద్యుత్ లైన్లు, విద్యుత్ స్తంభాలు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, ఇన్సులేటర్లు, కండక్టర్లు ఇతర విద్యుత్ మౌలిక సదుపాయాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.

కోర్ అర్బన్ రీజియన్ ఏకానమీ (జఖ=జు) పరిధిలోని అన్ని సర్కిళ్లలో 33 కేవీ సబ్‌స్టేషన్లు, 33 కేవీ మరియు 11 కేవీ ఫీడర్లు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు (జు=లు), ఎల్.టి. నెట్‌వర్క్‌లను సమగ్రంగా తనిఖీ చేసి వర్షాకాలానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా నాణ్యత, లైన్ క్లియరెన్స్, నిర్వహణ పనులు, పరికరాల స్థితిగతులు మరియు నెట్‌వర్క్ పనితీరును సీఎండీ గారు క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యుత్ అంతరాయాలకు దారితీసే సమస్యలను ముందుగానే గుర్తించి శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

మున్సూన్ సన్నద్ధతపై సమీక్ష

సికింద్రాబాద్ సర్కిల్

సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలోని తిరుమలగిరి సబ్‌స్టేషన్ నుండి వెలువడే 11 కేవీ వేణుగోపాల్ నగర్ ఫీడర్‌పై నిర్వహించిన "వాక్ అలాంగ్ ది లైన్" కార్యక్రమంలో సీఎండీ జితేష్ వి. పాటిల్ పాల్గొని విద్యుత్ లైన్లు, స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు ఇతర విద్యుత్ మౌలిక సదుపాయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ సర్కిల్ ఇన్‌చార్జ్ సూపరింటెండింగ్ ఇంజనీర్ దిలీప్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

మేడ్చల్ జోన్

అనంతరం గన్‌రాక్‌లోని మేడ్చల్ సర్కిల్ కార్యాలయంలో మున్సూన్ సన్నద్ధతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్షాకాలంలో నిరంతరాయ విద్యుత్ సరఫరా, లైన్ క్లియరెన్స్‌లు, ట్రీ ట్రిమ్మింగ్ పనులు, ఫీడర్ల నిర్వహణ, ట్రాన్స్‌ఫార్మర్ల భద్రత అత్యవసర స్పందన వ్యవస్థలపై సమగ్ర సమీక్ష చేపట్టారు. వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించేందుకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో మేడ్చల్ జోన్ చీఫ్ ఇంజనీర్ పి.వి. రమేష్, సూపరింటెండింగ్ ఇంజనీర్ కరుణాకర్ బాబు ఇతర అధికారులు పాల్గొన్నారు.

రంగారెడ్డి జోన్

తదుపరి రంగారెడ్డి జోన్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మున్సూన్ సన్నద్ధత పనులు, నిర్వహణ కార్యక్రమాలు, విద్యుత్ సరఫరా విశ్వసనీయత, ట్రీ ట్రిమ్మింగ్, లైన్ క్లియరెన్స్‌లు వినియోగదారుల సేవలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.

ఈ సమావేశంలో డైరెక్టర్ (కమర్షియల్ & హెచ్ఆర్) చక్రపాణి , రంగారెడ్డి జోన్ చీఫ్ ఇంజనీర్ పాండ్యా నాయక్ , జనరల్ మేనేజర్ (జీఎం) అంజయ్య ,సైబర్‌సిటీ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ చంద్రశేఖర్ , సారూర్‌నగర్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ , రాజేంద్రనగర్ డివిజనల్ ఇంజనీర్ రత్నాకర్ రావు ఇతర అధికారులు పాల్గొన్నారు

జీహెచ్ఎంసీ పరిధిలో విస్తృత స్థాయిలో ట్రీ ట్రిమ్మింగ్ పనులు

వర్షాకాలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా టీజీఎస్పీడీసీఎల్ జీహెచ్ఎంసీ పరిధిలోని 11 కేవీ ఫీడర్లపై చెట్ల కొమ్మల తొలగింపు (ట్రీ ట్రిమ్మింగ్) పనులను జూన్ 16, 2026 నుండి విస్తృత స్థాయిలో చేపట్టనుంది.

ఈ ప్రత్యేక కార్యక్రమం నెలాఖరు వరకు కొనసాగనుంది. విద్యుత్ లైన్లను తాకే చెట్ల కొమ్మలను తొలగించడం ద్వారా షార్ట్ సర్క్యూట్లు, ఫీడర్ ట్రిప్పింగ్‌లు మరియు విద్యుత్ అంతరాయాలను నివారించేందుకు చర్యలు చేపడుతున్నారు.

వర్షాలు, ఈదురుగాలుల సమయంలో విద్యుత్ వ్యవస్థను మరింత భద్రంగా ఉంచడంతో పాటు వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని టీజీఎస్పీడీసీఎల్ తెలిపింది.

# దెందుకూరులో ఘనంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూన్ 15**





దెందుకూరు గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, అయితం వెంకటేశ్వర్లు గారి భవనం నందు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక & విద్యుత్ శాఖ మంత్రి గౌరవనీయులు మల్లు భట్టి విక్రమార్క గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి భట్టి విక్రమార్క గారికి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం భట్టి విక్రమార్క గారు చేస్తున్న సేవలను కొనియాడుతూ ఆయనకు ఆయురారోగ్యాలు, మరిన్ని ఉన్నత పదవులు కలగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఊట్ల రాంబాబు, వార్డు సభ్యులు పగిడిపల్లి కిషోర్, సుగ్గల నగేష్, బండి శివ, యడ్లపల్లి సీతారామయ్య, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్ నన్నెబోయిన గంగరాజు, మాజీ ఎంపీటీసీ పి. వెంకటేశ్వర్లు, రామలయం చైర్మన్ యడ్లపల్లి సీతారామయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అయితం ప్రసాద్, రాయల ప్రసాద్, గుర్రం వీరయ్య, యడ్లపల్లి వీరయ్య, వై. రమణ, పమ్మిడి కృష్ణ, మువ్వా శ్రీనివాసరావు, టి. శ్రీనివాసరావు, హుస్సేన్ కబీర్ తదితర గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినాయక్ నగర్ పరిధిలో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేత

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ జూన్ 15**

11 కేవీ నిర్వహణ పనులు, డీటీఆర్ నిర్వహణ పనులు మరియు చెట్ల కొమ్మల తొలగింపు కార్యక్రమం కారణంగా మంగళవారం (16-06-2026) వినాయక్ నగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

**డైట్ ఫీడర్**

సమయం: ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు

విద్యుత్ సరఫరా నిలిపివేయబడే ప్రాంతాలు:

ఎల్బీ నగర్, వినాయక్ నగర్ బ్లాక్-2, దినకరన్ నగర్ కొంత భాగం, నేరేడ్‌మెట్ గ్రామం, న్యూ విద్యా నగర్, కేటీ నగర్, డైట్ కళాశాల, దేవి నగర్ కొంత భాగం, భగత్‌సింగ్ నగర్.

శారదా నగర్ ఫీడర్

సమయం: మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు

**విద్యుత్ సరఫరా నిలిపివేయబడే ప్రాంతాలు:**

వినాయక్ నగర్ బ్లాక్-1, అనంత్ నగర్, చంద్రగిరి కాలనీ, సూర్యా నగర్, శారదా నగర్ తదితర ప్రాంతాలు.

విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని విద్యుత్ శాఖ అధికారులు కోరారు.

# దుబాయ్‌లో క్యాబ్ డ్రైవర్, బైక్ రైడర్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

**హనుమకొండ జిల్లా ఉపాధి అధికారి ఏ.శ్యామల**

**ఎల్కతుర్తి, జూన్ 15(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ద్వారా నిరుద్యోగ యువతకు విదేశీ ఉద్యోగావకాశాలపై కీలక ప్రకటన విడుదలైంది.తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ మరియు కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలోని రిజిస్టర్డ్ రిక్రూట్మెంట్ ఏజెన్సీ అయిన తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) ద్వారా దుబాయ్‌లో క్యాబ్ డ్రైవర్లు, బైక్ రైడర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.జిల్లా ఉపాధి అధికారి ఏ. శ్యామల తెలిపారు. 23 నుంచి 45 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, సంబంధిత డ్రైవింగ్/రైడింగ్ అనుభవం మరియు ప్రాథమిక ఇంగ్లీష్ పరిజ్ఞానం కలిగి ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

**ఆదాయ వివరాలు:**

**క్యాబ్ డ్రైవర్లు :**

100 శాతం కమిషన్ ఆధారిత ఆదాయం. పనితీరు, ట్రిప్పుల సంఖ్య ఆధారంగా నెలకు సుమారు ?64,850 నుంచి 1,03,770 వరకు సంపాదించే అవకాశం.

**బైక్ రైడర్లు :**

100 శాతం కమిషన్ ఆధారిత ఆదాయం.పూర్తిచేసిన రైడ్లు, పనితీరు ఆధారంగా నెలకు ఏ ఈ డి 2,500 వరకు (సుమారు ?64,850 వరకు) సంపాదించే అవకాశం.దరఖాస్తుల స్వీకరణకు జూన్ 25, 2026 చివరి తేదీ. ఆసక్తి గల అభ్యర్థులు క్యూఆర్ కోడ్ ద్వారా నమోదు చేసుకుని తదుపరి స్క్రీనింగ్ ప్రక్రియలో పాల్గొనాలని సూచించారు.తుది ఎంపిక యజమాని అవసరాలు, పత్రాల పరిశీలన, వైద్య పరీక్ష, సెక్యూరిటీ క్లియరెన్స్, వీసా ఆమోదం మరియు కంపెనీ నిబంధనలకు లోబడి ఉంటుందని తెలిపారు.మరిన్ని వివరాల కోసం 9440049520, 9440048590 నంబర్లను సంప్రదించవచ్చని, అలాగే తమ సి వి లను శిఎంఏకమ్జ్ఞీఎమ్ఞీపెఖ్జలఖ్జీ.ఎంఏ కు పంపవచ్చని పేర్కొన్నారు.

హనుమకొండ జిల్లా నిరుద్యోగ యువత ఈ విదేశీ ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి ఏ. శ్యామల కోరారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన

**ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రామ్.**



**జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**

ఆమనగల్ మున్సిపాలిటీ లో కంబాలపల్లి పుల్లమ్మ. మరణించడం జరిగింది ఇట్టి విషయం తెలుసుకున్న మున్సిపాలిటీ బిఆర్ వార్డు కౌన్సిలర్. మంచి మనసున్న నాయకుడు ఆపద అంటే నేనున్నాను అని ముందుకు వచ్చే నాయకుడు పాపిశెట్టి రామ్ ఆమె కుటుంబాన్ని పరామర్శించి మృతురాలి కుటుంబ సభ్యులకు తక్షణ ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు యాదగిరి మాదిగ శ్రీనివాస్. రామ్ మిత్రమండలి సభ్యులు శ్రీను నాయక్. దేరంగుల భుజంగం. తదితరులు పాల్గొన్నారు

# మృగశిర ప్రవేశించి వారం దాటుతోంది అయినా వర్షాలు లేవు. ఎండలు మండుతున్నాయి.

**దేవాలయాలలో వరుణ యాగాలు జరిపించాలని ప్రజలు కోరుతున్నారు.**

**జన సముద్రం న్యూస్ జూన్ 15 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

సుమారు గత నాలుగు నెలలుగా విపరీతమైన ఎండలతో ప్రజలు ఇబ్బందులకు గురైనారు. మృగశిర కార్తె ఎప్పుడు వస్తుందా వర్షాలు ఎప్పుడూ కురుస్తాయా, ఎండ బాధ తప్పుతుందో, అనుకుంటూ రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు మృగశిర కార్తె కోసం ఎదురుచూస్తూ వచ్చారు. రుతుపవనాలు కూడా వస్తున్నాయని ప్రభుత్వాలు తెలియచేయడంతో రుతుపవనాల ద్వారా వర్షాలు పడతాయని ప్రజలు ఆశపడ్డారు.

జూన్ 8వ తేదీ మృగశిర కార్తె ప్రారంభమైంది. అయినా ఇరు రాష్ట్రాల్లో సరైన వర్షాలు లేక ఎండలు తగ్గక ప్రజలు ఇంకా ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. ప్రభుత్వాలు వెంటనే స్పందించి రెండు తెలుగు రాష్ట్రాల దేవాలయాలలో వరుణ యాగాలు, మొదలగు క్రతువులు జరిపించి వరుణ భగవానుని అనుగ్రహంతో మంచి వర్షాలు కురిసే విధంగా దేవాలయాలలో, మసీదులలో, చర్చిలలో పూజలు జరిపించాలని ప్రజలు కోరుతున్నారు.




# బ్రెజిల్ రికార్డును బద్దలుకొట్టిన జర్మనీ

2026 ఫిఫా వరల్డ్?కప్?లో మరో రికార్డ్ నమోదైంది. టోర్నీలో అత్యుత్తమ జట్లలో ఒకటైన జర్మనీ, ఐదుసార్లు ఛాంపియన్?గా నిలిచిన బ్రెజిల్ రికార్డ్?ను బద్దలు కొట్టింది. తాజాగా కురసావ్?పై జరిగిన మ్యాచ్?లోనే జర్మనీ ఆ అద్భుతమైన ఘనత సాధించింది. దీంతో ఫిఫాలో ప్రస్తుతం ఆ జట్టు అగ్రస్థానంలో కొనసాగుతోంది. టెక్సాస్ వేదికగా తాజాగా పసికూన కురసావ్?తో జర్మనీ తలపడింది. ఈ మ్యాచ్?లో ఆ జట్టుపై జర్మనీ 7-1 భారీ తేడాతో విజయం సాధించి ఫిఫా 2026లో శుభారంభం చేసింది. అయితే ఈ మ్యాచ్?లో ఒకటి కాదు రెండు కాద్ను జర్మనీ ఏకంగా ఏడు గోల్స్ చేయడం విశేషం. ఈ క్రమంలోనే పిఫా వరల్డ్?కప్ చరిత్రలో అత్యధిక గోల్స్ చేసిన జట్టుగా జర్మనీ రికార్డు కొట్టింది. ఇదివరకు ఈ రికార్డు బ్రెజిల్? పేరిట ఉంది. ఆ జట్టు ఇప్పటిదాకా 238 గోల్స్ చేసింది. ఈ మ్యాచ్?కు ముందు జర్మనీ ఖాతాలో 232 గోల్స్ ఉండేవి. అయితే కురసావ్?పై ఆధిపత్యం ప్రదర్శించిన జర్మనీ రికార్డు స్థాయిలో ఏడుసార్లు బంతిని గోల్?లోకి పంపింది. దీంతో 239 గోల్స్?లో ఫిఫా హిస్టరీలో అత్యధిక గోల్స్ చేసిన జట్టుగా కొనసాగుతోంది. ఫిఫా వరల్డ్?కప్? చరిత్రలో బ్రెజిల్, జర్మనీ దేనికి అదే సాటి! ఈ టోర్నీలో ఇవి అత్యుత్తమ జట్లు. బ్రెజిల్ రికార్డు స్థాయిలో ఇప్పటిదాకా ఐదుసార్లు ఛాంపియన్ (1958, 1962, 1970, 1994, 2002)గా నిలిచింది. మరోవైపు జర్మనీ సైతం అంతే బలమైన జట్టు. ఆ టీమ్ ఇప్పటిదా నాలుగుసార్లు (1954, 1974, 1990, 2014) టైటిల్ దక్కించుకుంది. ప్రస్తుతం బ్రెజిల్- జర్మనీ మధ్య గోల్స్ తేడా కేవలం ఒకే ఒక్కటి. పైగా ఈ టోర్నీలో బ్రెజిల్ ఇంకా రెండు మ్యాచ్?లు ఆడాల్సి ఉంది. దీంతో రాబోయే మ్యాచ్?ల్లో ఎన్ని గోల్స్ చేస్తుంది? మళ్లీ తమ పాప్ పొజిషన్?ను తిరిగి దక్కించుకుంటుందా? అనేది ఆసక్తికరం. మరోవైపు, జర్మనీ కూడా ఇంకా రెండు గేమ్?లు ఆడనుంది. ఇప్పటికే టాప్ ప్లేస్ దక్కింది. ఆ పొజిషన్?ను నిలబెట్టుకోవాలని జర్మనీ కూడా నిలడగా రాణిస్తుందనడంలో సందేహం లేదు. కాగా, ఈ మ్యాచ్?లో కురసావోపై జర్మనీ 7-1 తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో ఏడు లేదా అంతకంటే ఎక్కువ గోల్స్?ను నాలుగుసార్లు నమోదు చేసి ఏకైక దేశంగా జర్మనీ నిలిచింది. చివరిసారిగా ఆ జట్టు 2014 ఎడిషన్‌లో బ్రెజిల్‌పై ఈ ఘనత సాధించింది. ఇక ఖతార్ 2022లో గ్రూప్ దశను దాటడంలో జర్మనీ విఫలమైంది. ఈసారి టైటిల్? సాధించడమే లక్ష్యంగా ఈ టోర్నమెంట్‌లోనే అత్యంత పిన్న వయస్కుడైన కోచ్ జూలియన్ నాగెల్స్‌మాన్ నేతృత్వంలో ఈ జట్టు మరింత ప్రమాదకరంగా కనిపిస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి! జర్మనీ చివరిసారిగా 2014లో ప్రపంచ కప్ గెలిచింది.

# వైభవ్ సూర్యవంశీ వెనుక ఆరేళ్ల కఠిన శ్రమ




ఐపీఎల్ లాస్ట్ రెండు సీజన్లలో తన అద్భుతమైన బ్యాటింగ్‌తో అందరినీ ఆశ్చర్యపరిచిన యంగ్ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ సక్సెస్ వెనుక ఆరేళ్ల కఠిన శ్రమ దాగి ఉంది. కేవలం 15 ఏళ్ల వయసులోనే వరల్డ్ క్రికెట్ మోస్ట్ ఎక్సైటింగ్ బ్యాటింగ్ సెన్సేషన్‌గా మారిన వైభవ్, రీసెంట్ ఐపీఎల్ సీజన్లలో 237 ప్లస్ స్ట్రైక్ రేట్‌తో 776 రన్స్ చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ సూపర్ పర్ఫార్మెన్స్‌తో యూకే టూర్‌కు వెళ్లే ఇండియా టి20ఐ టీమ్‌కు సెలెక్ట్ అయ్యాడు. పాట్నాలోని తన అకాడమీలో ఎనిమిదేళ్ల వయసు నుంచి వైభవ్‌కు ట్రైనింగ్ ఇచ్చిన చైల్డ్‌హుడ్ కోచ్ మనీష్ ఓఝా అతని జర్నీ గురించి ఇంట్రెస్టింగ్ విషయాలు షేర్ చేశాడు. టెన్నిస్ బాల్ నుంచి హార్డ్‌బాల్ క్రికెట్‌కు మారినప్పటి నుంచి వైభవ్ రోజుకు కనీసం 600 బంతులు అంటే దాదాపు 100 ఓవర్లు ఫేస్ చేసేవాడని కోచ్ ఓఝా చెప్పాడు. ఉదయం 7.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నాన్‌స్టాప్‌గా ప్రాక్టీస్ సాగేది. ఫస్ట్ తానే స్వయంగా 200 నుంచి 300 బంతులు త్రోడౌన్స్ వేసేవాడినని, తాను అలసిపోతే సపోర్ట్ స్టాఫ్, వారు కూడా అలసిపోతే అకాడమీ బౌలర్లు వైభవ్‌కు బౌలింగ్ చేసేవారని తెలిపాడు. అందరూ అలసిపోయినా నెట్ సెషన్స్, బౌలింగ్ మెషిన్ల ద్వారా వైభవ్ తన బ్యాటింగ్ ప్రాక్టీస్ కంటిన్యూ చేసేవాడు. ఈ ఆరేళ్ల రిపీటెడ్ ట్రైనింగ్ వల్లే అతనిలో అద్భుతమైన మజిల్ మెమరీ, పవర్‌ఫుల్ బ్యాట్ స్వింగ్ క్రియేట్ అయ్యాయని విశ్లేషించాడు. సమస్తీపూర్ నుంచి రెండున్నర గంటల పాటు ట్రావెల్ చేసి వైభవ్ తన తండ్రి సంజీవ్‌తో కలిసి ఉదయం 5 గంటలకే పాట్నా అకాడమీకి వచ్చేవాడు. వైభవ్ కెరీర్ కోసం అతని పేరెంట్స్ ఎన్నో త్యాగాలు చేశారని కోచ్ గుర్తుచేసుకున్నాడు. వైభవ్ తల్లి ఆర్తి రోజు అర్ధరాత్రి 2 గంటలకే లేచి లంచ్ ప్రిపేర్ చేసేది. కేవలం వైభవ్, అతని తండ్రి కోసమే కాకుండా వారితో పాటు వచ్చే బౌలర్లు, అకాడమీలో పేద పిల్లల కోసం రోజు 10 నుంచి 15 మందికి సరిపోయే ఫుడ్ ప్యాక్ చేసి పంపేదని ఎమోషనల్ అయ్యాడు. పేరెంట్స్ ఫుల్ సపోర్ట్ వల్లే వైభవ్ ఈరోజు ఛాంపియన్ ప్లేయర్ అయ్యాడని స్పష్టం చేశాడు. వైభవ్ సూర్యవంశీ సక్సెస్ గ్రాఫ్ చూసిన తర్వాత ఇప్పుడు ఇండియా అంతటా పేరెంట్స్ తమ పిల్లలను క్రికెటర్లు చేయాలని డిసైడ్ అవుతున్నారు. ప్రస్తుతం ఐదేళ్ల చిన్న పిల్లలను కూడా అకాడమీకి తీసుకొస్తూ తమ బిడ్డను 'నెక్స్ట్ వైభవ్' లా మార్చాలని కోరుతున్నట్లు ఓఝా చెప్పాడు. వైభవ్ ఇప్పుడు ఇండియాలోని యంగ్ జనరేషన్‌కు ఒక రోల్ మోడల్, ఒక బిగ్ ఇన్‌స్పిరేషన్‌గా మారాడని సంతోషం వ్యక్తం చేశాడు. సరైన టెక్నికల్ పారామీటర్స్, కఠినమైన క్రమశిక్షణతో ఆడితే పాజిటివ్ రిజల్ట్స్ వస్తాయని వైభవ్ ప్రూవ్ చేశాడని కొనియాడాడు.




# మైదానంలో చూసే కోహ్లీ.. బయట ఉండే కోహ్లీ

## మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి ఇంట్రెస్టింగ్ కామెంట్స్



ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మీద ఉన్న ఒక బిగ్గెస్ట్ మిత్ (అపోహ) గురించి మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. కోహ్లీతో కలిసి చాలా ఏళ్లు ట్రావెల్ చేసిన శాస్త్రి, విరాట్ క్యారెక్టర్ గురించి ఓపెన్ అయ్యాడు. కోహ్లీ అహంకారి, గర్వంతో ఊగిపోతాడు, ఒక మొండి పిల్లాడిలా బిహేవ్ చేస్తాడు అని అందరూ అనుకుంటారు. శాస్త్రి మాటల ప్రకారం ఇదంతా నిజమే కావచ్చు కానీ, అది కేవలం క్రికెట్ గ్రౌండ్ వరకు మాత్రమే పరిమితం. ఫీల్డ్ బయట కోహ్లీ కంప్లీట్ డిఫరెంట్ పర్సన్ అని శాస్త్రి చెప్పాడు. మ్యాచ్ స్టార్ట్ అవ్వగానే అగ్రెసివ్ మోడ్‌లోకి వెళ్లి, బయటకు రాగానే నార్మల్‌గా మారిపోయే ఆ స్విచ్ ఆన్, స్విచ్ ఆఫ్ క్వాలిటీ కోహ్లీలో తనకు చాలా ఇష్టమని వివరించాడు. న్యూజిలాండ్ బ్యాటింగ్ లెజెండ్ కేన్ విలియమ్సన్ ఇంటర్నేషనల్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించడంతో విరాట్ కోహ్లీ ఎమోషనల్ అయ్యాడు. వీరిద్దరి స్నేహం 2008 అండర్-19 వరల్డ్ కప్ నుంచి కొనసాగుతోంది. 16 ఏళ్ల కెరీర్‌లో కివీస్ టీమ్ తరపున 378 మ్యాచ్‌లు ఆడి ఎన్నో రికార్డులు క్రియేట్ చేసిన విలియమ్సన్‌ను క్రికెట్ వరల్డ్ మొత్తం గౌరవిస్తుంది. 2025లో టి20 ఇంటర్నేషనల్స్ నుంచి కూడా తప్పుకోవాలని కేన్ తీసుకున్న డెసిషన్ తర్వాత కోహ్లీ సోషల్ మీడియాలో స్పెషల్ మెసేజ్ పోస్ట్ చేశాడు. మైదానంలో ప్రత్యర్థిగా ఉన్నా, బయట మాత్రం తమ మధ్య ఉన్న ఫ్రెండ్‌షిప్ చాలా విలువైందని కోహ్లీ రాసుకొచ్చాడు. ఐపీఎల్‌లో కూడా కోహ్లీ, విలియమ్సన్ చాలా సార్లు పోటీ పడ్డారు. విలియమ్సన్ సన్‌రైజర్స్ హైదరాబాద్, లక్నో సూపర్ జెయింట్స్ టీమ్స్ కు ప్రాతినిధ్యం వహించగా, కోహ్లీ ఆర్సీబీ మెయిన్ ప్లేయర్‌గా ఉన్నాడు. "నీ బ్యాటింగ్ చూడటం, నీతో పోటీ పడటం నాకు ఎప్పుడూ ఒక ప్లెజర్. అంతకంటే ఎక్కువగా నీ స్నేహాన్ని, క్రికెట్ పై నీకు ఉన్న విజన్‌ను నేను గౌరవిస్తాను" అని కోహ్లీ చెప్పాడు. ఇప్పటి వరకు కేన్ క్రికెట్ కోసం తన వంతు కృషి చేశాడని, ఇకపై విశ్రాంతి తీసుకుంటూ లైఫ్ ఎంజాయ్ చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు. జీవితం ఇప్పుడే మొదలైందని, అతనికి ఎప్పుడూ ఆల్ ది బెస్ట్ అని తన మిత్రుడికి ఫేర్వెల్ ఇచ్చాడు. రవిశాస్త్రి, కోహ్లీ కాంబినేషన్‌లో ఇండియా టీమ్ ఇంటర్నేషనల్ లెవెల్లో ఎన్నో విజయాలు సాధించింది. కోహ్లీ గ్రౌండ్ లో చూపే ఆ అగ్రెషన్ వెనుక టీమ్ గెలవాలనే తపన ఉంటుందని శాస్త్రి క్లారిటీ ఇచ్చాడు. ముఖ్యంగా స్లో పిచ్ ల మీద కూడా కోహ్లీ తన టెక్నిక్‌తో రన్స్ చేయగలడని కొనియాడాడు. క్రికెట్ క్లోజ్ టు హార్ట్ అని భావించే కోహ్లీ, ఆటను ఎప్పుడూ వదిలిపెట్టాలని అనుకోడని తెలిపాడు. ఇప్పుడు విలియమ్సన్ లాంటి మిత్రుడు తప్పుకోవడంతో కోహ్లీ కాస్త ఫీల్ అయినప్పటికీ, అతని గ్లోరియస్ కెరీర్ పట్ల సంతోషంగా ఉన్నట్లు స్పష్టం చేశాడు.



# ఫేస్ ప్యాక్‌లు కాదు.. ఆనందంతోనే అందం: రష్మిక

మెరిసే చర్మం వెనుక రహస్యం ఏంటని అడిగితే క్రీములు, ఫేస్ ప్యాక్‌ల పేర్లు చెబుతుంటారు అందరూ.రష్మిక మాత్రం 'మనసులో ఆనందం' అంటున్నారు. ఇటీవల ఇన్‌స్టాగ్రామ్ లైవ్‌లో అభిమానులతో ముచ్చటించిన ఆమె.. తన గ్లోయింగ్ స్కిన్ సీక్రెట్ బయటపెట్టారు. ఒక అభిమాని రష్మికను ఆమె బ్యూటీ వెనుక ఉన్న రహస్యం ఏంటని అడగ్గా.. దానికి 'ఎప్పుడూ సంతోషంగా ఉండండి. మిమ్మల్ని నవ్వించే వాళ్లతోనే ఉండండి. మనలోని ఆ అమాయకత్వాన్ని కాపాడుకుంటేనే నిజమైన ఆనందం దొరుకుతుంది' అని ఆమె జవాబిచ్చారు. మనసు సంతోషంగా ఉంటే ముఖం దానంతట అదే మెరుస్తుందని వివరించారు. బ్యూటీ ప్రొడక్ట్స్ కంటే పాజిటివిటీనే అసలైన అందమని రష్మిక చెప్పిన మాటలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి.



## వెంకటేశ్, కళ్యాణ్ రామ్ కాంబో
## మరో సినిమా ప్లాన్ చేస్తున్న అనిల్ రావిపూడి



టాలీవుడ్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న దర్శకుడు అనిల్ రావిపూడి మరో భారీ మల్టీస్టారర్ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ముఖ్యంగా సంక్రాంతి సీజన్‌లో ఆయన సినిమాలకు ప్రత్యేక క్రేజ్ ఏర్పడింది. 'సంక్రాంతికి వస్తున్నాం', 'మన శంకర వరప్రసాద్ గారు' వంటి వరుస విజయాల తర్వాత అనిల్ రావిపూడి ఇప్పుడు విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్‌లతో కలిసి ఓ క్రేజీ మల్టీస్టారర్ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే వెంకటేష్‌తో 'ఎఫ్2', 'ఎఫ్3' వంటి విజయవంతమైన చిత్రాలు అందించిన అనిల్, కళ్యాణ్ రామ్‌తో తన తొలి చిత్రం 'పటాస్' ద్వారా సూపర్ హిట్ అందుకున్నారు. ఇప్పుడు ఈ ఇద్దరు హీరోలను ఒకే సినిమాలో చూపించబోతుండటంతో ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. సాహు గారపాటి నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు ఇప్పటికే పూర్తయ్యాయి. ప్రీ-ప్రొడక్షన్ పనులు కూడా దాదాపు ముగింపు దశకు చేరుకున్నాయని సమాచారం. పూర్తి స్థాయి యాక్షన్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందనున్న ఈ చిత్రాన్ని 2027 సంక్రాంతి కానుకగా విడుదల చేయాలని మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సినిమా టైటిల్‌కు సంబంధించి ఆసక్తికరమైన ప్రచారం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. పండుగ వాతావరణం, ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్, అనిల్ రావిపూడి స్టైల్ కామెడీకి సరిపోయేలా ఈ చిత్రానికి 'సంక్రాంతి సరుకు' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఈ టైటిల్ మాస్, ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకట్టుకునే అవకాశముందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే దీనిపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఇదిలా ఉంటే, ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన 'సింగ్ గీతం' గోల్డెన్ బ్లాక్‌బస్టర్ ఈవెంట్‌లో అనిల్ రావిపూడి చేసిన వ్యాఖ్యలు కూడా వైరల్‌గా మారాయి. ప్రముఖ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు తెరకెక్కించిన ఈ చిత్ర విజయోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, నిర్మాత నాగ్ అశ్విన్‌పై ప్రశంసలు కురిపించారు. సాధారణంగా మేము ట్రైలర్లు, ప్రమోషన్లతో సినిమాపై హైప్ క్రియేట్ చేయడానికి చాలా కష్టపడతాం. కానీ నాగ్ అశ్విన్ మాత్రం ట్రైలర్ లేకుండానే సినిమాను విడుదల చేసి విజయం సాధించారు. ఆ ఫార్ములా నాకు బాగా నచ్చింది. ఇకపై నా సినిమాలకు కూడా ట్రైలర్లు కట్ చేయను అంటూ సరదాగా వ్యాఖ్యానించారు.


## సల్మాన్‌తో రాజ్ నిడుమోరు చిత్రం

'ది ఫ్యామిలీ మ్యాన్', 'ఫర్జీ' వంటి సూపర్ హిట్ సిరీస్‌లకు దర్శకత్వం వహించిన రాజ్ నిడిమోరు ఇప్పుడు బాలీవుడ్‌లో భారీ సినిమాకు సిద్ధమవుతున్నారు. తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో రాజ్ ఆసక్తికర విషయాలు వెల్లడించారు. 'ఒక హాలీవుడ్ సినిమా స్క్రిప్ట్ ఇప్పుడే మొదలైంది, అది ప్రీ-ప్రొడక్షన్ దశలో ఉంది. మరో సిరీస్ కూడా అభివృద్ధి దశలో ఉంది. మా హిందీ సినిమా నిర్మాణం త్వరలో ప్రారంభం కానుందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను దృష్టిలోపెట్టుకొని, భారీ బడ్జెట్‌తో ఈ సూపర్ సినిమా రూపొందిస్తున్నారు. అక్టోబర్‌లో ఈ షూటింగ్ ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో సల్మాన్ ఖాన్ హీరోగా నటిస్తారని సమాచారం. అయితే ఈ విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. గతంలోనూ ఈ సినిమా గురించి వార్తలు ప్రచారమయ్యాయి. ఈ చిత్రంలో రాజ్ భార్య సమంత హీరోయిన్‌గా నటించే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. అయితే, వాటిని రాజ్ సన్నిహిత వర్గాలు



కొట్టిపారేశాయి. ఇక, సల్మాన్ ప్రస్తుతం దర్శకుడు వంశీ పైడిపల్లి, నిర్మాత దిల్‌రాజు కాంబినేషన్‌లో వస్తున్న మూవీలో షూటింగ్‌లో బిజీగా ఉన్నారు.

## పెద్ది కలెక్షన్ల దూకుడు
### మొత్తం రూ.307.98 కోట్ల గ్రాస్ కలెక్షన్లు



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కించిన స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా దూసుకుపోతోంది. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ పొందుతూ వసూళ్ల పరంగా కూడా సత్తా చాటుతోంది. మొదటి వారం తర్వాత వీక్‌డేస్‌లో కొంత మందగించిన కలెక్షన్లు, రెండో వీకెండ్‌లో మళ్లీ ఊపందుకోవడం విశేషం. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, విడుదలైన 11వ రోజు ఆదివారం 'పెద్ది' మరోసారి బలమైన ప్రదర్శన కనబరిచింది. దేశవ్యాప్తంగా సుమారు 4,133 షోల ద్వారా రూ.9.20 కోట్ల నెట్ కలెక్షన్లు సాధించినట్లు సమాచారం. దీంతో భారతీయ బాక్సాఫీస్ వద్ద 11 రోజుల్లో ఈ చిత్రం రూ.216 కోట్ల నెట్, రూ.256.23 కోట్ల గ్రాస్ వసూళ్లను నమోదు చేసినట్లు తెలుస్తోంది. ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా 'పెద్ది' మంచి స్పందనను అందుకుంటోంది. విదేశీ మార్కెట్లలో ఇప్పటివరకు సుమారు రూ.51.75 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్లు ట్రేడ్ రిపోర్ట్స్ చెబుతున్నాయి. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా మొత్తం రూ.307.98 కోట్ల గ్రాస్ కలెక్షన్లను తన ఖాతాలో వేసుకున్నట్లు సమాచారం. మరోవైపు చిత్ర బృందం మాత్రం మొత్తం వసూళ్లు రూ.393 కోట్లకు చేరుకున్నాయని ప్రకటించింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి సుమారు రూ.195.30 కోట్ల గ్రాస్ వసూళ్లు నమోదైనట్లు సమాచారం. ఇది సినిమా విజయానికి కీలకంగా మారిందని ట్రేడ్ విశ్లేషకులు చెబుతున్నారు.రెండో వీకెండ్‌లో కలెక్షన్లు మళ్లీ జోరందుకోవడంతో 'పెద్ది' మరిన్ని రికార్డుల దిశగా పయనిస్తోంది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో బ్రేక్ ఈవెన్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, ఫుల్ రన్ ముగిసే నాటికి రామ్ చరణ్ కెరీర్‌లోనే అత్యంత విజయవంతమైన చిత్రాల్లో ఒకటిగా నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## నాగార్జునతో చేతులు కలపనున్న అనిల్



టాలీవుడ్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న దర్శకుడు అనిల్ రావిపూడి మరో ఆసక్తికరమైన కాంబినేషన్‌కు సిద్ధమవుతున్నాడని, తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు చూస్తే అక్కినేని నాగార్జునతో సినిమా దాదాపు ఖాయమైనట్లే కనిపిస్తోంది. ఈ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అనిల్ రావిపూడి తన కెరీర్‌లో ఇప్పటికే పలువురు అగ్ర హీరోలతో కలిసి బ్లాక్‌బస్టర్ చిత్రాలను అందించారు. ముఖ్యంగా సీనియర్ స్టార్ హీరోలైన మెగాస్టార్ చిరంజీవి, నటసింహం బాలకృష్ణ, విక్టరీ వెంకటేష్‌లతో సినిమాలు చేసి విజయాలు సాధించారు. దీంతో టాలీవుడ్‌లో ఒకే తరం నలుగురు అగ్ర హీరోలతో పనిచేసే అరుదైన అవకాశానికి ఆయన మరింత చేరువయ్యారు. గతంలో నాగార్జున-అనిల్ రావిపూడి కాంబినేషన్‌పై అనేక వార్తలు వచ్చినప్పటికీ అవి ప్రచారాలుగానే మిగిలిపోయాయి. అయితే తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న అనిల్ రావిపూడి చేసిన వ్యాఖ్యలు మరోసారి ఈ కాంబినేషన్‌ను వార్తల్లోకి తెచ్చాయి. ఒక షో ప్రమోషన్స్ సందర్భంగా సీనియర్ నటి రాధ మాట్లాడుతూ,నేను చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జునలతో సినిమాలు చేశాను అని చెప్పగా, వెంటనే స్పందించిన అనిల్ రావిపూడి చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్‌లతో తాను చేసిన సినిమాల పేర్లను ప్రస్తావించారు. అనంతరం 'నాగార్జున గారితో మనం త్వరలో తీయబోతున్నాం' అని సరదాగా వ్యాఖ్యానించారు. ఈ మాటలే ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. తాజా సమాచారం ప్రకారం, నాగార్జున 101వ చిత్రాన్ని అనిల్ రావిపూడి దర్శకత్వం వహించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. అంతేకాకుండా ఈ సినిమాను 2028 సంక్రాంతి కానుకగా విడుదల చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది. అయితే దీనిపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

## కరుప్ప విజయంతో మరింత బిజీగా త్రిష
## రెమ్యునరేషన్ కూడా పెంచినట్లు టాక్






సౌత్ సినీ ఇండస్ట్రీలో రెండు దశాబ్దాలకు పైగా తన స్టార్‌డమ్‌ను నిలబెట్టుకున్న హీరోయిన్ త్రిష మరోసారి వార్తల్లో నిలిచారు. ప్రస్తుతం ఆమె రెమ్యూనరేషన్‌కు సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వరుస విజయాలతో కెరీర్‌లో మళ్లీ బిజీ అయిన త్రిష, కొత్త సినిమాల కోసం తన పారితోషికాన్ని పెంచినట్లు సినీవర్గాల్లో ప్రచారం జరుగుతోంది. త్రిష కెరీర్‌ను పరిశీలిస్తే ఎన్నో విజయాలతో పాటు కొన్ని పరాజయాలు కూడా ఎదురయ్యాయి. అయితే ప్రతిసారి చిన్న విరామం తర్వాత ఆమె మరింత బలంగా తిరిగి వచ్చి తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఇదే కారణంగా ఆమెను సౌత్ ఇండస్ట్రీలో అత్యంత నిలకడైన హీరోయిన్లలో ఒకరిగా భావిస్తారు. ఇటీవల కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో విజయాలు సాధించకపోయినా, తాజాగా కరుప్పు వంటి భారీ హిట్‌తో త్రిష మార్కెట్ మళ్లీ ఊపందుకుందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఆమె కెరీర్‌లో మరో గోల్డెన్ ఫేజ్ నడుస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా పెద్ద హీరోల సరసన అవకాశాలు రావడం, పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు పెరగడం, ప్రేక్షకుల్లో ఇప్పటికీ మంచి ఆదరణ ఉండటం ఆమె క్రేజ్‌కు ప్రధాన కారణాలుగా చెప్పొచ్చు. యువ హీరోయిన్ల నుంచి గట్టి పోటీ ఉన్నప్పటికీ, తన అనుభవం, నటన, స్క్రీన్ ప్రెజెన్స్‌తో త్రిష ప్రత్యేక స్థానాన్ని కొనసాగిస్తున్నారు. అందుకే నిర్మాతలు ఇప్పటికీ ఆమెను తమ ప్రాజెక్టుల్లో భాగం చేసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారని సమాచారం. ఇటీవల విడుదలైన కరుప్పు చిత్రం విజయంతో త్రిషకు కొత్త అవకాశాలు మరింత పెరిగినట్లు టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా తెలుగు, తమిళ భాషల్లో ఒకేసారి రూపొందే ద్విభాషా చిత్రాల కోసం ఆమెను సంప్రదిస్తున్నట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే త్రిష తన రెమ్యూనరేషన్‌ను కూడా పెంచినట్లు వార్తలు వెలువడు తున్నాయి. మరోవైపు త్రిష చేతిలో ఇప్పటికే పలు ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు ఉన్నాయి. తెలుగు, తమిళంతో పాటు ఇతర దక్షిణాది భాషల నుంచి కూడా అవకాశాలు వస్తున్నాయి.

# శ్రీవారి శాశ్వత నిత్యాన్నదానానికి విరాళం

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 15 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి సోమవారం నందిగామ వాస్తవ్యులు కే నరసింహారావు కుటుంబ సభ్యులు రూ. 1,00,100/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు.

దేవస్థానం ఏఈవో మెట్టపల్లి దుర్గారావు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన



బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

# ఈఏపీసెట్, ఈసెట్ విద్యార్థులు వెబ్ కౌన్సెలింగ్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్




**ఎల్కతుర్తి జూన్ 15,(జనసముద్రం)**

.హుస్నాబాద్‌లోని శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఈఏపీసెట్, ఈసెట్ అర్హత సాధించిన విద్యార్థులు జూలై 19వ తేదీ నుంచి ప్రారంభమయ్యే వెబ్ కౌన్సెలింగ్‌లో తప్పనిసరిగా పాల్గొని ఉన్నత విద్య అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఎల్కతుర్తి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్ సూచించారు.సోమవారం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులు తమ ర్యాంకులకు అనుగుణంగా కళాశాలలను ఎంపిక చేసుకునే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.హుస్నాబాద్‌లోని శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, ఆధునిక వసతులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.జూలై 19వ తేదీ నుంచి ప్రారంభమయ్యే కౌన్సెలింగ్ ప్రక్రియలో ఈఏపీసెట్, ఈసెట్ అర్హత సాధించిన విద్యార్థులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు.కౌన్సెలింగ్‌కు హాజరయ్యే విద్యార్థులు ర్యాంక్ కార్డు, హాల్ టికెట్, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్ (టీసీ), స్టడీ సర్టిఫికెట్లు, కుల మరియు ఆదాయ ధ్రువపత్రాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు.అధికారిక కౌన్సెలింగ్ వెబ్‌సైట్ ద్వారా స్లాట్ బుకింగ్, సర్టిఫికెట్ వెరిఫికేషన్, వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియలను పూర్తి చేసి శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో అడ్మిషన్లు పొందాలని ఆయన కోరారు.విద్యార్థుల సౌకర్యార్థం కళాశాలలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్ సేవలు అందుబాటులో ఉంటాయని, సందేహాల నివృత్తికి అవసరమైన సహాయాన్ని అందిస్తామని అంబాల శ్రీకాంత్ తెలిపారు. విద్యార్థులు తమ భవిష్యత్ లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని సరైన కోర్సు, కళాశాలను ఎంపిక చేసుకోవాలని ఆయన సూచించారు.

# పెంచికల్‌పేట ఉపసర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

**ఎల్కతుర్తి, జూన్ 15:(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం పెంచికల్‌పేట గ్రామ ఉపసర్పంచ్ మద్రి అశోక్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుని పదవి నుంచి తొలగించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు అందింది.ఫిర్యాదుదారు ఎ.జి. మధుకర్ రెడ్డి సమర్పించిన వినతిపత్రంలో, ఉపసర్పంచ్ తన హోదాను ఉపయోగించి కోతులనడ ఐకేపీ (ఐకెపి) కేంద్రం నుంచి సుమారు 500 గన్నీ సంచులను తీసుకున్నారని ఆరోపించారు.



రైతులకు పంపిణీ చేయాల్సిన గన్నీ సంచులను వ్యక్తిగత అవసరాల కోసం వినియోగించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.దీని వల్ల ఐకేపీ కేంద్రంలో రైతులకు గన్నీ సంచుల కొరత ఏర్పడి, కనీస మద్దతు ధర (ఎం.ఎస్.పి)కు కాకుండా మిల్లర్లు నిర్ణయించిన ధరలకు పంటను విక్రయించాల్సి వచ్చి రైతులు నష్టపోయారని ఆరోపించారు.ప్రభుత్వ ఆస్తులను దుర్వినియోగం చేశారనే ఆరోపణల నేపథ్యంలో ఉపసర్పంచ్ మద్రి అశోక్‌ను పదవి నుంచి తొలగించి, పూర్తి స్థాయి విచారణ జరిపిచట్టపరమైన చర్యలుతీసుకోవాలని ఫిర్యాదుదారులు జిల్లా కలెక్టర్‌ను కోరారు.ఈ ఫిర్యాదును గ్రీవెన్స్ సెల్ ద్వారా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సమర్పించినట్లు తెలిపారు.ఫిర్యాదుపై అధికారులు విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

**గమనిక :** ఇవి ఫిర్యాదుదారులు చేసిన ఆరోపణలు మాత్రమే.సంబంధిత అధికారుల విచారణ అనంతరం వాస్తవాలు నిర్ధారణ కావాల్సి ఉంది.

# చింతమనేనికి బాసటగా నిలిచిన కూటమి పార్టీలు





**- దుగ్గిరాల క్యాంపు కార్యాలయానికి తరలివచ్చిన ఎమ్మెల్యేల బృందం - ఎమ్మెల్యే చింతమనేనితో భేటీ**

**- చింతమనేని సంఘీభావంగా దుగ్గిరాల క్యాంపు కార్యాలయానికి భారీగా చేరుకున్న టీడీపీ, బిజెపి, జనసేన శ్రేణులు**

**జనసముద్రం న్యూస్,ఏలూరు జిల్లా,జూన్ 15 వ తేదీ**

"మీ ఎమ్మెల్యే చింతమనేనికి మేమంతా అండగా ఉన్నాం - ఎప్పటికీ ఉంటాం కూడా అని మాజీ మంత్రి , కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ వెల్లడిచేశారు

రాజకీయాల కన్నా వ్యక్తిత్వం ముఖ్యం అనుకునే నాయకుడు చింతమనేని ప్రభాకర్ అని ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు , ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడారు

కోవర్ట్ రాజకీయాలపై మొదట్లోనే స్పందిస్తే ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయంటూ ఎమ్మెల్యేలను కోరిన దెందులూరు కూటమి శ్రేణులు..."ఆ శ్రీనివాస్ జస్ట్ ఒక పేరుకు మాత్రమే టిడిపి కార్యకర్త, ఏనాడు పార్టీ కార్యక్రమాల్లో కూడా పాల్గొనలేదు. అటువంటి వ్యక్తి గురించి పట్టించుకోవాల్సిన అవసరం కూడా ఇకపై మనకి లేదు అని దెందులూరు టిడిపి శ్రేణులకు సూచించిన కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి

# నర్సరావుపేట విజయోత్సవ సభకు తరలి వెళ్ళిన యర్రబాలెం టీడీపీ నాయకులు, కార్యకర్తలు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, జూన్ 15;**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యి, రెండు సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొన్న సందర్భంగా నర్సరావుపేట పట్టణంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో సోమవారం టీడీపీ తలపెట్టిన భారీ బహిరంగ విజయోత్సవ సభ కు వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు రాయంకుల కృష్ణ ఆధ్వర్యంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్ళటం జరిగింది.




# గోపాలపురం గర్వించదగ్గ నాయకుడు.. నియోజకవర్గ రూపురేఖలు మార్చిన మద్దిపాటి

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 15 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ఒకప్పుడు రాజకీయంగా, అభివృద్ధి పరంగా వెనుకబడిన గోపాలపురం నియోజకవర్గం, నేడు రాష్ట్ర స్థాయిలోనే ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకుంటోంది. దీనికి ప్రధాన కారణం మద్దిపాటి వెంకట రాజు నిరంతర కృషి, ఆయన చూపుతున్న చొరవ అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. నియోజకవర్గ రూపురేఖలను సమూలంగా మారుస్తూ, అభివృద్ధికి చిరునామాగా గోపాలపురాన్ని తీర్చిదిద్దిన ఆయన, ప్రజల మనిషిగా విశేష ఆదరణ పొందుతున్నారు.

గోపాలపురం నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి చాలామంది ప్రజాప్రతినిధులు ప్రాతినిధ్యం వహించినప్పటికీ, నియోజకవర్గ సమస్యలను అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర స్థాయిలో బలంగా వినిపించిన నాయకుడిగా మద్దిపాటి వెంకట రాజు చరిత్ర సృష్టించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోనే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా గోపాలపురం పేరు మార్మోగేలా ఆయన వ్యూహాత్మక అడుగులు వేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన నుంచి పరిపాలనా సంస్కరణల వరకు ఆయన ప్రతి పనిలోనూ ఒక స్పష్టమైన విజన్ కనిపిస్తోంది."మా ప్రాంతాన్ని అభివృద్ధి చేసే నాయకుడు రావాలి" అని దశాబ్దాలుగా ఆశించిన ప్రజలకు మద్దిపాటి వెంకట రాజు నిజమైన భరోసాను ఇచ్చారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి సమస్యను తన సొంత సమస్యగా భావించి పరిష్కరించడం, ప్రజలతో నిరంతరం మమేకం అవ్వడం ఆయనను మిగతా నాయకుల కంటే ప్రత్యేకంగా నిలబెట్టింది.నేడు గోపాలపురంలో ఎక్కడ విన్నా ఒకటే మాట వినిపిస్తోంది. "అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న మా ప్రాంతానికి మద్దిపాటి వెంకట రాజు దొరకడం మా అదృష్టం. ఆయన నిస్వార్థ



సేవ, ప్రజల పట్ల చూపే ప్రేమాభిమానాలు మమ్మల్ని ఆకట్టుకుంటున్నాయి" అని స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

అభివృద్ధి,ప్రజాసేవ,పరిపాలనలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతూ, గోపాలపురం నియోజకవర్గ ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్న మద్దిపాటి వెంకట రాజు నిజంగానే గోపాలపురం గర్వించదగ్గ నాయకుడు.

# కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి కుందుర్పమ్మ దేవత

**కుందుర్పి, జూన్ 15,జనసముద్రం న్యూస్:**

కుందుర్పి కొండపై స్వయంభువుగా వెలసిన శ్రీ కుందుర్పమ్మ అమ్మవారికి మంగళవారం రోజు న విశేష పూజలు ఘనంగా నిర్వహించారు.

అమ్మవారి దర్శనం కోసం పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. మహిళలు, యువత, వృద్ధులు కుటుంబ సమేతంగా పూజల్లో పాల్గొన్నారు. భక్తులు కొబ్బరికాయలు కొట్టి, పసుపు, కుంకుమ సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి ఆలయం భక్తుల రద్దీతో కళకళలాడింది. పూజల సందర్భంగా అమావాస్య రోజున ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

ప్రత్యేక అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. పూజల అనంతరం తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. రైతులకు మంచి పంటలు పండాలని,



కుటుంబాల్లో శాంతి, సౌభాగ్యాలు నెలకొనాలని మొక్కుకున్నారు. కుందుర్పమ్మ తల్లి మహిమతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

విశేష పూజలతో కుందుర్పి అమ్మవారి దర్శనం



పొందిన భక్తులు ఆధ్యాత్మిక ఆనందాన్ని వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,భక్తాదులు పాల్గొన్నారు.

# సోమావతి అమావాస్య వేళ వేయి స్తంభాల దేవాలయంలో ప్రత్యేక పూజలు

## రుద్రాభిషేకం చేసిన ఇనుగాల వెంకటరామిరెడ్డి

**ఎల్కతుర్తి, జూన్ 15:(జనసముద్రం)**

చారిత్రిక వేయి స్తంభాల దేవాలయంలో సోమవారం సోమావతి అమావాస్య పురస్కరించుకుని ప్రత్యేక ఆధ్యాత్మికకార్యక్రమాలుఘనంగానిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా రుద్రేశ్వర స్వామి వారికి ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించారు.

కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కూడా) చైర్మన్, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇనుగాల వెంకటరామిరెడ్డి దేవాలయాన్ని సందర్శించి రుద్రేశ్వర స్వామికి రుద్రాభిషేకం నిర్వహించారు.అనంతరం ఆలయ నాట్య మండపంలో ఆయనకు తీర్థప్రసాదాలు, స్వామివారి శేష వస్త్రాలను ఆలయ అధికారులు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన వెంకటరామిరెడ్డి, చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఈ దేవాలయం ముందు భాగాన్ని కూడా ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. దేవాలయం పరిసరాలను మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు గార్డెన్ ఏర్పాటు చేయడంతో పాటు భక్తులకు పార్కింగ్ సమస్యలేకుండాచర్యలు చేపడతామని వెల్లడించారు. ఈ మేరకు పరిసర ప్రాంత గృహ యజమానులకు ఇప్పటికే సమాచారం అందించామని, త్వరలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు.



వేద ఆశీర్వచనం అందిస్తున్న గంగు ఉపేందర్ శర్మ

సోమావతి అమావాస్య సందర్భంగా వేలాది మంది మార్వాడీ మహిళా భక్తులు దేవాలయ ప్రాంగణంలోని రావి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి దీపాలు వెలిగించారు. సనాతన ధర్మంలో ప్రకృతి ఆరాధనకు ఉన్న విశిష్ట స్థానాన్ని ప్రతిబింబించేలా ఈ కార్యక్రమాలు సాగాయి. వృక్షాలను దైవ స్వరూపంగా భావించి పూజించడం భారతీయ సంస్కృతిలో అనాదిగా కొనసాగుతున్న సంప్రదాయమని భక్తులు తెలిపారు.ఇదిలా ఉండగా, వేసవి సెలవులు ముగిసి కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో అనేక మంది తల్లిదండ్రులు తమ పిల్లలతో కలిసి పాఠశాలలకు వెళ్లే ముందు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయంలో నిర్వహించిన వైదిక కార్యక్రమాలను ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, మణికంఠ శర్మ అవధాని, ప్రణవ్ శర్మలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మధుకర్, రామకృష్ణ, రజిత తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్ల కూటమి పరిపాలనను స్వాగతిద్దాం... విపక్షాల కుళ్ళు, కుతంత్ర, దుష్ప్రచారాలను, కుట్రలను భగ్నం చేద్దాం.!

## - ఎమ్మిగనూరు తాలుకా జనసేన పార్టీ ప్రధాన సీనియర్ నాయకులు బి సి నాగరాజు

**జన సముద్రం న్యూస్ ప్రతినిధి ఎమ్మిగనూరు జూన్ 16**

ఎమ్మిగనూరు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో తాలుకా జనసేన పార్టీ ప్రధాన సీనియర్ నాయకులు బి సి నాగరాజు పత్రికా, మీడియా ముఖంగా మాట్లాడుతూ భారత దేశ బిజెపి రథసారధి ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ, టిడిపి జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు, జనసేనాధీనేత ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్, యువగళం నేత శ్రీ నారా లోకేష్ ల ఆధ్వర్యంలో ఏర్పాటైన ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పరిపాలనకు రెండేళ్లు పూర్తిచేసుకున్న శుభసందర్భంగా "అభివృద్ధి, సంక్షేమం-రెండేళ్ల నమ్మకం" సోషల్ మీడియా వేదికగా రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం సమావేశంలు నిర్వహించడం చాల గర్వించదగ్గ విషయం అని ముఖ్యంగా గత ప్రభుత్వం పూర్తిగా ప్రజాస్వామ్య వ్యవస్థలో అభివృద్ధిని, సంక్షేమాన్ని విస్మరించిందని, కానీ...! నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధితో పాటు విద్య, వైద్యం, ఉపాధి కల్పన, మౌలిక వసతులు, సదుపాయాలు మొదలైన అన్ని సామాజిక,ఆర్థిక రంగాల్లో ముందుకు సాగుతోందని,




ఇలాగే మున్ముందుకు సాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కావున ఇలాంటి ప్రభుత్వానికి ప్రజలు వెన్నంటి ఉండాలని, విపక్షాల ద్వంద్వ వైఖరి, కుళ్ళు, కుతంత్రాలు, కుట్రలను, కూటమి ప్రభుత్వం ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ, కూటమి ప్రభుత్వంపై జరుగుతున్న దుష్ప్రచారాలను, అవాంఛనీయ సంఘటనలను సైతం భగ్నం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జనసేన సీనియర్ నాయకులు బి సి నాగరాజు, జనసైనికులు, పాల్గొన్నారు.

# నర్సరావుపేట లో జరిగే విజయోత్సవ సభ తరలి వెళ్ళిన పట్లవీడు అంకమరావు సైన్యం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, జూన్ 15;**





రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొన్న సందర్భంగా పల్నాడు జిల్లా నరసరావుపేట లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో సోమవారం విజయోత్సవ సభను ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సభకు మాచర్ల నియోజకవర్గం వెల్దుర్థి మండలంలోని పట్లవీడు గ్రామం నుండి బత్తుల అంకమ్మరావు ఆధ్వర్యంలో కూటమి సైన్యం తరలి వెళ్ళటం జరిగింది.

# 63వ బూత్ లో జరిగిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్వే (ఓటర్ వెరిఫికేషన్ "సర్") కార్యక్రమం



**జనసముద్రంన్యూస్,మాచర్ల, జూన్ 15;**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని పదో వార్డు లోని 63వ బూత్ నందు సోమవారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్వే ( ఓటర్ వెరిఫికేషన్ "సర్") కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తో కలిసి 63వ బూత్ ఇంచార్జ్ షేక్ జానీ భాష పాల్గొని ఓటర్ వెరిఫికేషన్ చేయటం జరిగింది.

# 72వ బూత్ లో జరిగిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్వే (ఓటర్ వెరిఫికేషన్ "సర్") కార్యక్రమం

## పాల్గొన్న సంభోజు వేణు

**జనసముద్రంన్యూస్,మాచర్ల, జూన్ 15;**



పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని 72వ బూత్ నందు సోమవారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్వే ( ఓటర్ వెరిఫికేషన్ "సర్") కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఎల్వో తో కలిసి బిఎల్ఏ సంభోజు వేణు పాల్గొని ఓటర్ వెరిఫికేషన్ చేయటం జరిగింది.

# విజయోత్సవ సభకు తరలి వెళ్ళిన మాచర్ల పట్టణ టీడీపీ నాయకులు, కార్యకర్తలు



**జనసముద్రంన్యూస్,జూన్ 15 పల్నాడు జిల్లా, మాచర్ల, ;**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొన్న సందర్భంగా పల్నాడు జిల్లా నరసరావుపేట లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో సోమవారం విజయోత్సవ సభను ఏర్పాటు చేయటం జరిగింది.

ఈ సభకు మాచర్ల పట్టణానికి చెందిన పలువురు టీడీపీనాయకులు, కార్యకర్తలు వెళ్ళటం జరిగింది.

జనసముద్రం
ప్రతి అక్షరం జనం కోసం
ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ
తాజా వార్తలకోసం మా వెబ్‌సైట్ మరియు యూట్యూబ్ ఛానల్‌ను సందర్శించండి మరియు సబ్‌స్క్రైబ్ చేసుకోండి
94941 84136
fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

# జంగారెడ్డిగూడెం బ్యాంక్ ఆఫ్ బరోడా గోల్డ్ లోన్ బాధితుల చలో ఏలూరు కలెక్టరేట్

- మా బంగారం మాకు ఇప్పించండి అంటూ జిల్లా కలెక్టరేట్ ముందు గోల్డ్ లోన్ బాధితులు ధర్నా
- బంగారం తాకట్టు పెట్టి లోన్ తీసుకున్న రైతులు, ఇతర బాధితులకు తక్షణం న్యాయం చేయాలి.
- గోల్డ్ గోల్ మాల్ పై సమగ్ర విచారణ జరపాలి.. దొంగలను కఠినంగా శిక్షించాలి..




**జనసముద్రం న్యూస్,ఏలూరు సిటీ,జూన్15**

జంగారెడ్డిగూడెం బ్యాంక్ ఆఫ్ బరోడా గోల్డ్ లోన్ బాధితులు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం చలో ఏలూరు కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మా బంగారాన్ని మాకు ఇప్పించండి అంటూ జిల్లా పరిషత్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టరేట్ ముందు గోల్డ్ లోన్ బాధితులు ధర్నా నిర్వహించారు. సమగ్ర విచారణ వెంటనే పూర్తి చేసి న్యాయం చేయాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ కుటుంబ మరియు వ్యవసాయ అవసరాల నిమిత్తం జంగారెడ్డిగూడెం బ్యాంక్ ఆఫ్ బరోడా లో రైతులు,చిరు వ్యాపారులు,వృత్తిదారులు, ఇతరులు అనేక మంది తమ బంగారాన్ని తాకట్టు పెట్టి గోల్డ్ లోన్ తీసుకున్నారని, వారు తాకట్టు పెట్టిన గోల్డ్ గోల్ మాల్ అయిందన్నారు. వారు తాకట్టుకు వచ్చిన బంగారం బ్యాంకులో లేదని, ఆ బంగారం స్థానంలో ఇనుప వస్తువులు, సుద్ద ముక్కలు వంటివి పెట్టి తాకట్టు పెట్టిన బంగారాన్ని బ్యాంకు అధికారులే దొంగతనం చేశారని చెప్పారు. తప్పుడు పత్రాలు, ఆన్ లైన్ లో తప్పుడు లెక్కలు చూపించి జిల్లాలో అతిపెద్ద స్కాం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతో కష్టపడి సంపాదించుకున్న బంగారాన్ని ఎంతో నమ్మకంతో తాకట్టు పెడితే బ్యాంక్ అధికారులే గోల్ మాల్ చేయడం దుర్మార్గమని విమర్శించారు. గత పది రోజులుగా పెద్ద ఎత్తున బ్యాంకు ముందు ఆందోళన చేస్తున్న కూడా బ్యాంక్ ఆఫ్ బరోడా అధికారులు బాధితుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. సమగ్ర విచారణ వెంటనే పూర్తి చేసి గోల్డ్ లోన్ బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బాధితుల బంగారం బాధితులకు అందే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్.లింగరాజు మాట్లాడుతు జంగారెడ్డిగూడెం బ్యాంక్ ఆఫ్ బరోడా గోల్డ్ లోన్ బాధితులకు సిపిఎం అండగా ఉంటుందని ప్రకటించారు. బాధితుల పోరాటానికి మద్దతు తెలియజేశారు. బ్యాంకులో తాకట్టు పెట్టిన బంగారానికి గ్యారెంటీ లేకపోవడం దారుణమన్నారు. ఈ బ్యాంకులో 2,600 వరకు ఖాతాలు ఉంటే ఇప్పటివరకు 1600 ఖాతాదారులను విచారణ చేశారని, మిగిలిన విచారణ వెంటనే పూర్తి చేయాలని కోరారు. 82 బ్యాంకు ఖాతాదారులు తాకట్టు పెట్టిన బంగారంలో 4 కేజీల 28 గ్రాములు కనిపించడం లేదని, మిగిలిన ఖాతాదారుల బంగారం కూడా పరిశీలిస్తే ఆ బంగారం 15 కేజీల వరకు ఉండవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా ఉన్నతాధికారులు యుద్ధ ప్రాతిపదికన బాధితుల బంగారాన్ని బాధితులకు అప్పగించేలా చర్యలు చేపట్టాలన్నారు.

గోల్డ్ లోన్ బాధితులు కొప్పుల సత్తిరెడ్డి,గెడా ఆనంద ప్రసాద్, తలారి నందిని, ఆర్.దుర్గాభవాని, గోలి కృష్ణారెడ్డి, కోనా రాము తదితరులు మాట్లాడుతూ బ్యాంక్ ఆఫ్ బరోడాలో మేము తాకట్టు పెట్టిన బంగారం కనిపించడం లేదని, బ్యాంకు అధికారులే మా బంగారాన్ని కాజేశారని ఆందోళన వ్యక్తం చేశారు. వివిధ అవసరాల కోసం బంగారాన్ని తాకట్టు పెడితే మమ్మల్ని మోసం చేయడం దారుణమని, గత పది రోజులుగా ఆందోళన చేస్తున్నా అధికారులు స్పష్టమైన హామీ ఇవ్వకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మా బంగారాన్ని మాకు ఇప్పించేలా బ్యాంక్ ఆఫ్ బరోడా ఉన్నతాధికారుల నుండి మాకు స్పష్టమైన హామీ పత్రాలు ఇప్పించాలని, వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

**బంగారం గోల్ మాల్ పై స్పందించిన జిల్లా కలెక్టర్..**


ధర్నా అనంతరం గోల్డ్ లోన్ బాధితులు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం,సిపిఎం నాయకులు జిల్లా కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి స్పందిస్తూ గోల్డ్ లోన్ బాధితులకు బంగారం అందేలా బ్యాంక్ ఆఫ్ బరోడా రీజినల్ మేనేజర్ హామీ ఇచ్చేలా చర్యలు చేపట్టాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ కు ఆమె ఆదేశం జారీ చేశారు. సమగ్ర విచారణ పూర్తి చేస్తున్నామని న్యాయం చేస్తామని కలెక్టర్ చెప్పారు.

ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన గోల్డ్ లోన్ బాధితులు కలగర రామారావు, సిహెచ్.సత్యనారాయణ, కొఠారి చంద్రశేఖర్,ఆరేపల్లిరామారావు,మల్లాపు లక్ష్మీపార్వతి, బి.వెంకటేశ్వరరావు, గుత్తా సీతారాములు, చిలుకూరి అచ్చిరెడ్డి, పొరపాటి ఏసు, నాకిరెడ్డి లక్ష్మీప్రసన్న, సిహెచ్.శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల పులి అన్నాడు.. కాక్రోచ్ అయ్యాడు..!

- సుపరిపాలన హిట్ తో తరిమికొడతాం ..!
- రెండేళ్ల పాలన విజయోత్సవ సభలోఎమ్మెల్యే జూలకంటి.

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నరసరావుపేట , జూన్ 15;**





సైకో సైన్యాధ్యక్షుడు జగన్ రెడ్డి పులివెందుల పులి అని గొప్పలు చాటి, చివరికి కాక్రోచ్ అయ్యాడని మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఎద్దేవా చేశారు. సోమవారం నరసరావుపేట పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నమ్మకం, అభివృద్ధి,సంక్షేమం పేరుతో ఏర్పాటు చేసిన విజయోత్సవ భారీ బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ముందుగా పల్నాడు జిల్లా ఇంచార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్,సహచర ఎమ్మెల్యేలతో కలిసి సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పలు ప్రభుత్వ అనుబంధ స్టాల్స్ ను పరిశీలించారు. అనంతరం వేదికపై ఆయన మాట్లాడుతూ..

కూటమి ప్రభుత్వం రెండేళ్లలో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతుందని కొనియాడారు. సూపర్ సిక్స్ పథకాల అమలతో అన్ని వర్గాల వారికి గతంలో ఎన్నడూలేని విధంగా మేలు జరిగిందని చెప్పుకొచ్చారు. ఒక్క ఛాన్స్ పేరుతో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసిన జగన్ రెడ్డిని ప్రజలు జీవితంలో నమ్మరని ఆరోపించారు. యువతను గంజాయి మత్తులో ముంచి,వారి భవిష్యత్తును అంధకారంలో నెట్టిన దుర్మార్గుడే నిరసనలు చేయడం విడ్డూరమన్నారు. అన్ని వర్గాల వారిని దారుణంగా వంచించి, వెన్నుపోటు పొడిచి శ్రీరంగం నీతులు చెప్పడం జగన్ రెడ్డికే చెల్లుతుందని విమర్శించారు. చెత్తపన్ను వేసి ప్రజలను జలగల పీల్చిన నీచుడు జగన్ రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు.దుర్మార్గ పాలనతో హింసించిన వైసీపీని రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ ఛీఫ్ విప్ జీవి ఆంజనేయులు, మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, పెద్దకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, తదితర కూటమిపార్టీలనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారిని ఆదుకుంటామంటున్నా మండవ చారిటబుల్ ట్రస్ట్

**జనసముద్రం న్యూస్, జూన్ 15 పల్నాడు జిల్లా ప్రతినిధి**




మండల కేంద్రమైన దుర్గిలో మాచర్ల లక్ష్మణ్ గత కొన్ని సంవత్సరాలుగా సెల్యూన్ షాప్ లో పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తూ అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ తన కుమారుడిని చదివించాడు, కానీ ఇప్పుడు తన కుమారుడిని చదివించడానికి అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలుసుకున్న మండల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మండవ రవి తన మండవ చారిటబుల్ ట్రస్ట్ బృందం సమాచారంతో తెలుసుకొని మాచర్ల లక్ష్మణ్ కుమారుడు చదువుకోవడానికి దుర్గి వాస్తవుల సమక్షంలో 20వేల రూపాయలను అందజేశారు. తాను చదువుకోవడానికి అవసరమైన అంత డబ్బును అందజేస్తామని అందరి సమక్షంలో మాటిచ్చారు.

తదనంతరం మండవ రవి మాట్లాడుతూ ఇప్పుడు ఉన్నటువంటి యువత చదువులో బాగా రాణించి వారి భవిష్యత్తును బంగారు బాటగా మార్చుకునే విధంగా తమ జీవితాన్ని తీర్చిదిద్దుకోవాలని మన దేశ అభివృద్ధికి తోడ్పడటానికి వారు భాగస్వాములు కావాలని తెలియజేశారు. అలాగే చదవగలగే సామర్థ్యం ఉండి ఆర్థికంగా వెనకబడి ఉన్న విద్యార్థులకు సహాయం చేయడానికి మండవ చారిటబుల్ ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందుంటుందని పల్నాడు జిల్లాలో మండవ చారిటబుల్ ట్రస్ట్ బృందం అన్నివేళలా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిని సమీక్షిస్తూ ఉంటుందని మంచి చేయటానికి తాము ఎప్పుడూ ముందుంటామని మండవ రవి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండవ చారిటబుల్ ట్రస్ట్ బృందం ఓబులేసున పల్లె బుజ్జి దుర్గి ప్రజలు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా


**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జూన్15**

ఏలూరు జిల్లా చింతలపూడిలో కూటమి శ్రేణులు భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించారు.

ఈ సందర్భంగా చింతలపూడి ఎమ్మెల్యే సొంగ. రోషన్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే వివరించారు.

గత ప్రభుత్వ హయాంలో చేయనటువంటి అనేక అభివృద్ధి పనులను కూటమి ప్రభుత్వం పూర్తి చేసిందని పేర్కొన్నారు.

అభివృద్ధి అంటే కూటమి కూటమి అంటే అభివృద్ధి అని ఎమ్మెల్యే రోషన్ కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రగతి మరియు ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తోందని, అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని అన్నారు.





ఈ కార్యక్రమంలో టిడిపి చింతలపూడి నియోజకవర్గ పరిశీలకులు రావి. వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ జిల్లా, జగ్గవరపు.ముత్తారెడ్డి ప్రధానకార్యదర్శి. చింతలపూడి,ఏఎంసీ చైర్మన్ చీదరాల.దుర్గాపార్వతి మధుబాబు, చింతలపూడి మాజీ ఎమ్మెల్యే గంటా.మురళీ రామకృష్ణ, రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి.శ్యామ్ చంద్ర శేషు, జనసేన పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు మేకా.ఈశ్వరయ్య, ఏలూరు జిల్లా బీజేపీ అధ్యక్షులు విక్రమ్ కిషోర్, తెలుగుదేశం పార్టీ ఏలూరు జిల్లా ప్రధాన క చింతలపూడి మండల టీడీపీ అధ్యక్షులు చింతం.విష్ణు, జనసేన చింతలపూడి మండల పార్టీ అధ్యక్షుడు చీదరాల. మధుబాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రాయచోటి అభివృద్ధి ప్రదాత,ఆదర్శప్రాయుడు గడికోట శ్రీకాంత్ రెడ్డి

## ఎంపీపీ సుదర్శన్ రెడ్డి

**లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ జూన్ 15**

రాయచోటి అభివృద్ధి ప్రదాత, అందరికీ

ఆదర్శప్రాయుడైన వైయస్సార్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాయచోటి మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి మరెన్నో పుట్టినరోజులు జరుపుకుని , రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు పొందాలని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్యలు ఆకాంక్షించారు. సోమవారం శ్రీకాంత్ రెడ్డి 56వ పుట్టినరోజు సందర్భంగా మండలంలోని స్థానిక ఎంపీపీ సుదర్శన్ రెడ్డి నివాసంలో భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు



పంచిపెట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు, కార్యకర్తలు కు అన్నం వడ్డీంచ్చారు.ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటిని అన్నమయ్య జిల్లాగా తీసుకురావడానికి తాను తనకు దక్కాల్సిన మంత్రి పదవిని సైతం లెక్కచేయకుండా ఈ ప్రాంతము అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో రాయచోటికి జిల్లా కేంద్రం ను తీసుకొచ్చిన మహోన్నతమైన వ్యక్తి గడికోట శ్రీకాంత్ రెడ్డి అని వారు కొనియాడారు.

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఆప్తమిత్రుడుగా పేరుందిన గడికోట శ్రీకాంత్ రెడ్డి అనునిత్యం పేద ప్రజలు బాగుండాలనే సంకల్పంతో రాయచోటి నియోజకవర్గ ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు అనునిత్యం పాటుపడ్డారన్నారు. ఇలాంటి గొప్ప నాయకుడు,మహోన్నతమైన వ్యక్తి మన ప్రాంత వాసి కావడం, మన నియోజకవర్గానికి ఆణిముత్యం కావడం మనం చేసుకున్న అదృష్టమని వారన్నారు.2029లో మరో మారు మన గడికోట శ్రీకాంత్ రెడ్డిని రాయచోటి ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని, మంత్రి పదవి స్థానంలో కూర్చోబెట్టాలని, మన ప్రాంత అభివృద్ధికి బాటలు వేసుకోవాలని వారన్నారు.

ఈ కార్యక్రమం లో ఎంపీటీసీలు దస్తగిరి, జగన్ మోహన్ రెడ్డి, లక్ష్మీనారాయణ,శంకర్ నాయుడు, సుబ్బరాయుడు, గంగమ్మ ఆలయ మాజీ చైర్మన్ సామాల నరసింహారెడ్డి, వైయస్సార్సీపి దప్పేపల్లి యువ నాయకులు పాపిరెడ్డి సిద్దారెడ్డి, ఉప సర్పంచ్ లు రాజారెడ్డి, సంజీవ రెడ్డి, రాజబాబు,మాజీ సర్పంచ్ లు రమణయ్య, సిద్దక నాగిరెడ్డి, జనార్దన్ రెడ్డి, గడ్డం ప్రభాకర్ రెడ్డి, దుర్గయ్య,వెంకటరమణ, దుర్గయ్య, మహేంద్ర బాబు, మాజీ ఎంపిటిసి రామ్మోహన్ శెట్టి,వాటర్ షెడ్ చైర్మన్ తోపిరెడ్డి మల్ రెడ్డి, లక్కిరెడ్డిపల్లి మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు బాబ్జన్,మైనార్టీ నాయకులు చాన్ భాష, జాకీర్, ఖాజా, నాసిర్,అలిభాష, జమాల్ బాషా, ఇర్షద్,దుబాయ్, రఫీ, సాహెబ్ , అబ్దుల్ నబీ, వైయస్సార్సీపి నాయకులు ఢిల్లీ విశ్వనాథరెడ్డి, లక్ష్మిరెడ్డి,బంఢ్రేడ్డి శంకర్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, దప్పేపల్లి రంగారెడ్డి, వరప్రసాద్ రెడ్డి, మద్దిరేవుల రాఘవ రెడ్డి, కొండారెడ్డి, సభపతి నాయుడు, దప్పేపల్లి ప్రసాద్ రెడ్డి, దాప్పేపల్లి శ్రీధర్ రెడ్డి, కొండా ఓబుల్ రెడ్డి, గుడ్లవారిపల్లి లక్ష్మీరెడ్డి,చెన్నారెడ్డి, రఘునాధ రెడ్డి, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ ఓబులేసు, మాజీ డీలర్ మోహన్ కుమార్, నాగార్జున, లక్కిరెడ్డిపల్లి వైఎస్సార్సీపి యూత్ అధ్యక్షులు కోదండ జగన్నాధ నాయుడు, జగన్ మోహన్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,వెంకటరమణ రెడ్డి,కొనంపేట రామాంజులు రెడ్డి, తోపిరెడ్డి గోపాల్ రెడ్డి,సూర్యనారాయణ రెడ్డి,



పక్కిరారెడ్డి, చిన్న వెంకటరమణ,చెన్నకేశవ రెడ్డి (బాబు), నారద,మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ రమణ, ఈడిగపల్లి సుబ్బారాయుడు, దిలీప్ రాజు, సుదర్శన్ రాజు,ధవాళేశ్వర్, చంద్రశేఖర్,పురుషోత్తం, మల్లేష్ నాయుడు, పూటకాలపల్లి రమణ, ఉప్పు శ్రీను, చౌటపల్లి గంగరాజు, మట్లి రెడ్డెయ్య,దియ్యాల నరసింహారెడ్డి,పాలేం బాబు రెడ్డి, నాగముని రెడ్డి,మాజీ డీలర్ శివమల్లప్ప నాయుడు, భాను, సుబ్బయ్య,శేఖర్, నరసింహులు, పద్మనాభం,రమణ, శ్రీను, రవి, ఆంజనేయులు,నాగరాజా,జయరామ, మల్లీ,నాగులు,నారాయణ,రాజేష్,చిన్నప్ప, వీరనాగయ్య, నాగేంద్ర, మండలంలోని వైఎస్ఆర్ సీపీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ సీహెచ్సిలో రక్తదాన శిబిరం నిర్వహణ: సూపరింటెండెంట్ మహేష్

**- రక్తదానం చేసిన సీఆర్పిఎఫ్ ఆఫీసర్ కమాండింగ్ జయచంద్ర నాయుడు, సిబ్బంది**
**- ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా శిబిరం నిర్వహణ**
**- శిబిరంలో పాల్గొన్న డాక్టర్ దత్త శ్రీ, సిబ్బంది**

**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జూన్15:**

ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని మాచర్ల మండలం విజయపురిసౌత్ సీహెచ్సిలో సోమవారం సీఆర్పీఎఫ్ పోలీసుల నేతృత్వంలో జిల్లా సమన్వయ అధికారి ఆధ్వర్యంలో ఆస్పత్రి సూపర్నెంట్ డా. మహేష్, డా.దత్త శ్రీ అధ్యక్షతన రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆఫీసర్ కమాండింగ్ 234 బెటాలియన్ సీఆర్పిఎఫ్ జయచంద్ర నాయుడు, సీఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ సురేష్ పైక్ రాయి, ఏఎస్ఐ సిద్దేశ్వర, హెడ్ కానిస్టేబుల్ అప్పన్న, కానిస్టేబుల్ ప్రజేష్, నిస్సార్ అహ్మద్ పలువురు పాల్గొని రక్తదానం చేశారు.

సీఆర్పిఎఫ్ ఆఫీసర్ కమాండింగ్ జయచంద్ర





నాయుడు మాట్లాడుతూ ప్రపంచ రక్త దాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని తమ సీఆర్పిఎఫ్ బెటాలియన్ నేతృత్వంలో రక్తదానం చేయడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ప్రమాదంలోనున్న ఎంతోమంది క్షతగాత్రులు సరైన సమయంలో రక్తం అందక మృతి చెందుతున్నారన్నారు. అలాంటి వారికి రక్తదానం అందించడం ద్వారా వారి ప్రాణాలను కాపాడేందుకు అవకాశం ఉంటుందన్నారు. రక్తదానం చేయడం మన బాధ్యతన్నారు.

**అనంతరం సూపర్నెంట్ మహేష్, డా.దత్త శ్రీ మాట్లాడుతూ** సీఆర్పిఎఫ్ పోలీసులు ఎంతో బాధ్యతాయుతంగా రక్తదానం చేయడం అభినందనీయం అన్నారు. రక్తదానం చేయడం ద్వారా ప్రాణప్రాయస్థితిలోనున్న వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. వారిని ప్రాణాలతో కాపాడేందుకు అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ నిరంజన్ రెడ్డి, సిబ్బంది పయార్థ సుధాకర్, ఆరోగ్య మిత్ర ప్రసాద్ రావు, ల్యాబ్ టెక్నీషియన్ రాంబాబు, కష్ణ నాయక్, పలువురు పాల్గొన్నారు.

# శివలింగాపురం లో జరిగిన పంట పొలాల రీ సర్వే ప్రోగ్రాం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,**
**వెల్దుర్తి మండలం, జూన్ 15;**

ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పంట పొలాల రీ సర్వే కార్యక్రమం మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు పంచాయతీ లో గల శివలింగాపురం గ్రామంలో గల పొలాల్లో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు రైతుల ఈ-కేవైసీ పూర్తి చేసి అనంతరం వారి పంట పొలాలను రీ సర్వే చేయటం జరిగింది.





ఈ రీసర్వే ప్రోగ్రాం లో రెవెన్యూ అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడి కాలువకు నీటి విడుదల నిలుపుదల

**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జూన్ 15**

నాగార్జునసాగర్ కుడి కాలువకు సోమవారం

మధ్యాహ్నం 12 గంటలకు అధికారులు నీటిని నిలుపుదల చేశారు. గత నెల 25న తాగునీటి అవసరాల నిమిత్తం కృష్ణానది యాజమాన్య బోర్డు 10 టిఎంసిల నీటిని కేటాయించింది. నీటి విడుదల పూర్తి అవ్వటంతో కుడి కాలువకు పూర్తిగా నీటిని నిలుపుదల చేశారు.

ఈ కార్యక్రమంలో డీఈఈ. టి మురళీధర్, ఏ ఈ ఈ



సుధ, డ్యాం సిబ్బంది రమణ తదితరులు ఉన్నారు.

# జమ్మనపల్లి ఎస్సీ కాలనీ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన డా. షేక్ మహబూబ్ వలి



**మార్కాపురం, జూన్ 15 (జన సముద్రం న్యూస్)**

జమ్మనపల్లి గ్రామ ఎస్సీ కాలనీలో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి అధికారులను కోరారు.

జమ్మనపల్లి ఎస్సీ కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలపై డాక్టర్ మహబూబ్ వలికి వినతి పత్రం అందజేయగా, ఆయన కాలనీని సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. అనంతరం తన బృందంతో కలిసి మార్కాపురం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు.

కాలనీలో వీధి దీపాల కొరత కారణంగా రాత్రి వేళల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దాదాపు 30 సంవత్సరాలుగా డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగు నీరు నిల్వ ఉండి దోమల వ్యాప్తికి, సీజనల్ వ్యాధులకు కారణమవుతోందన్నారు.

అలాగే ఉపాధి హామీ పథక పనుల్లో ఎస్సీ కాలనీవాసులకు సమాన అవకాశాలు కల్పించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. వెంటనే వీధి లైట్లు ఏర్పాటు చేయడం, డ్రైనేజీ కాలువలు నిర్మించడం, ఉపాధి హామీ పనుల్లో ఎస్సీ కాలనీ ప్రజలకు సమాన అవకాశాలు కల్పించాలని కలెక్టర్‌ను కోరారు.

ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్, కాంగ్రెస్ నాయకుడు షేక్ మహబూబ్ సుభాని తదితరులు పాల్గొన్నారు

# వన మల్లికార్జున స్వామి వారికి ప్రత్యేక పూజలు

**మొగల్తూరు జూన్ 15 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**



పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం మొగల్తూరు గ్రామపంచాయతీ పరిధిలో స్వయంభుగా వెలసి ఉన్న శ్రీ వన మల్లికార్జున స్వామి వారి ఆలయంలో సోమవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆలయ అర్చకులు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గ్రామ ప్రజల సుఖసంతోషాలు, రాష్ట్ర ప్రజల ఆయురారోగ్యాలు, సమృద్ధి కోసం స్వామివారిని ప్రార్థించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. పూజా కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో భక్తుల నడుమ ఘనంగా జరిగింది.

# వృద్ధులను గౌరవిద్దాం

## వారి హక్కులను కాపాడుదాం నాగిడి రాంబాబు







ఆరోగ్య వర్షిణి ట్రస్ట్
మొగల్తూరు మండలం - ముత్యాలపల్లి ప.గో.జిల్లా, 534 281
సెల్ : 9703443133 హెల్త్ & హ్యాపీనెస్
ప్రపంచ వృద్ధుల దుర్వినియోగ అవగాహన దినోత్సవం
బట్టలు, ఫ్రూట్స్ ,బిస్కెట్లు ,బ్రెడ్స్ పంపిణీ

**మొగల్తూరు జూన్ 15 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

మొగల్తూరు మండలం పాతపాడు కంత లో శ్రీదేవి వృద్ధుల ఆశ్రమ నందు ప్రపంచ వృద్ధుల దుర్వినియోగ అవగాహన దినోత్సవం కార్యక్రమాన్ని ఆరోగ్య వర్షిణీ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రస్ట్ చైర్మన్ నాగిడి రాంబాబు పాల్గొని ఈ విధంగా మాట్లాడారు , వృద్ధులు సమాజానికి మార్గదర్శకులని, వారి అనుభవాలు భావితరాలకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. వృద్ధులపై ఎటువంటి దుర్వినియోగం, నిర్లక్ష్యం లేదా వివక్ష జరగకుండా ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. సందర్భంగా ఆశ్రమంలో నివసిస్తున్న వృద్ధులకు బట్టలు, పండ్లు, బ్రెడ్, బిస్కెట్లు మరియు ఇతర నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. వృద్ధులను గౌరవించడం, వారి పట్ల ప్రేమాభిమానాలు చూపడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని రాంబాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దొంగ శ్రీను, బస్వని రెడ్డియ్య,నరసింహారాజు, ఆంజనేయరాజు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు




**జనసముద్రం న్యూస్,జ్ఞానాపురం,విశాఖపట్నం,,జూన్,17,**

41 వ వార్డు జ్ఞానాపురం ప్రజలు చాలా కాలం నుంచి జూబిలీ స్కూల్ వద్ద రిక్వెస్ట్ బస్టాప్ ను ఏర్పాటు చేయలనీ డిమాండ్ చేస్తున్నారు ,,ప్రజల డిమాండ్ మేరకు ఆర్టీసీ వారి సహకారం తో మరియు దక్షిణ నియోజక వర్గ ఏం ఎల్ ఏ వంశీ కృష్ణ సహకారం తో మరియు జ్ఞానాపురం ప్రజల సహకరామ్ తో ఏర్పాటు చేయడం జరిగింది అని 41వ వార్డ్ బీజేపీ ప్రెసిడెంట్ వంక సంజీవి చెప్పారు,,ఈ కార్యక్రమానికి దక్షిణా నియోజకవర్గ ఏం ఎల్ ఏ వంశీ కృష్ణ శ్రీనివాస్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ అప్పల నాయుడు ,జ్ఞానాపురం చర్చి గురువులు రెవరెండ్ ఫాదర్ రత్నాకర్,రెవరెండ్ ఫాదర్ సునీల్,జూబిలీ స్కూల్ హెచెం సిస్టర్ అంతోనమ్మ, పీపీసీ ప్రెసిడెంట్ సిరిముసిరి రాజేష్, బోగా బుల్లి తదితరులు హాజరయ్యారు,

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో దండోరా నాయకులుఫిర్యాదులు

**జనసముద్రం న్యూస్,అమడగురు15 /6 2026**

శ్రీ సత్య సాయి జిల్లా అమడగూరు మండలం జూన్ 15వ తేదీ 2026 అమడగూరు మండల అధ్యక్షులు యనమల గంగులప్ప ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో అమడగూరు మండల ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మండల తహసిల్దార్ మారుతిప్రకాష్ అధికారికి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రం అందజేశారు

ఈ సందర్భంగా మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మాట్లాడుతూ యనమల గంగులప్ప మాట్లాడుతూ మండలంలోని పది గ్రామ పంచాయతీల క్షేత్రస్థాయి పరిధి ఎస్సీ మాదిగ దళితవాడ 22గ్రామాలలోని స్మశాన వాటికలు మంజూరు చేయాలి

డప్పు కళాకారులు అలాగే చర్మకారులు పెన్షన్లు తీసుకుంటున్న

అందరికీ ఐడి కార్డులు మంజూరు చేయాలి

సిసి రోడ్లు ఇంటింటికి వాటర్ కుళాయిలు ఏర్పాటు చేయాలి




దూదరగుట్టపల్లిలో వాటర్ ట్యాంకు పైపులు చెడిపోయినాయి తయారు చేయాలి

సముద్రము రీసర్వేషణ వివిధ గ్రామాల్లోగ్రామాలలో రిజర్వేషన్ భూములు జాయింట్లు పరిష్కారం చేయాలని

జెకెపల్లి కసముద్రం చిన్నగానిపల్లి స్మశాన వాటికలో స్థలాలు మంజూరు చేశారు

ఈ గ్రామాలలో స్మశాన వాటికలో హద్దులు కనపరిచి బౌండ్రీలు బోర్లు మంజూరు చేయాలి

10 గ్రాముల పంచాయతీల్లోని ఎస్సీ కమ్యూనిటీ భవనాలు మంజూరు చేయాలి

మండలంలోని దళితవాడ గ్రామాల్లో వీధిలైట్లు మౌలిక వసతులు మంజూరు చేయాలి

ప్రజావాణి పరిష్కార వేదికలో పలు సమస్యలు వినతిపత్రం ద్వారా తెలియజేశాను

పరిష్కారం చేస్తారని తెలియజేశారు

ఈ కార్యక్రమంలో ఆమడగూటరు మండల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండలం ప్రధాన కార్యదర్శి మండల గౌరవ సలహాదారులు రామానుజులు వానేలుదొడ్డప్ప దండు ఉత్తప్ప ఉపాధ్యక్షులు నరసింహులు పేట సురేష్ విలేకరి రామానుజులు అంజనప్ప పనసల కుల్లాయప్ప అంజిబురుజు నారాయణప్పయనమల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమంలో రెండేళ్లలోనే స్పష్టమైన ముద్ర

**- ప్రతి కుటుంబం అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం**
**- ప్రజా సంక్షేమం సుపరిపాలన అభివృద్ధితో ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరిచిన కూటమి ప్రభుత్వం**
**- గొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారాల్ని తిప్పి కొడదాం... కూటమి ప్రభుత్వ విజయాల్ని క్షేత్రస్థాయిలో బ్రాండింగ్ చేద్దాం...**
**- స్వర్ణాంధ్ర విజన్ 2047తో దేశంలో అగ్రస్థానంలో నిలుద్దాం.**
**- రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**రాయచోటి జనసముద్రం న్యూస్ జూన్ 15**

రాష్ట్ర ప్రజలు వ్యక్తం చేసిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అనే మూడు ప్రధాన స్తంభాలపై రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లిందని రాష్ట్ర రవాణా, యువజనక్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.

రెండు సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం విడుదల చేసిన ప్రకటనలో మంత్రి మాట్లాడుతూడ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే కాకుండా ప్రతి కుటుంబ జీవన ప్రమాణాల మెరుగుదల, ఉపాధి అవకాశాల విస్తరణ, మహిళా సాధికారత, రైతు సంక్షేమం, యువత భవిష్యత్‌కు బలమైన పునాది వేయడమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తోందన్నారు.

**సంక్షేమ పథకాలతో కోట్లాది కుటుంబాలకు నేరుగా లబ్ధి**
**రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాల ద్వారా ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనాలు చేకూరాయని మంత్రి పేర్కొన్నారు.**

- తల్లికి వందనం ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10,090 కోట్లు అందజేశారు.
- స్త్రీశక్తి పథకం కింద మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణ సౌకర్యం కల్పించగా ఇప్పటివరకు 71 కోట్ల ప్రయాణాలు నమోదయ్యాయి.
- దివ్యాంగ శక్తి ద్వారా దివ్యాంగులకు ఉచిత ప్రయాణంతో 32 లక్షల ప్రయాణాలు జరిగాయి.
- దీపం2 పథకం కింద ఇప్పటివరకు 4.26 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశారు.
- రాష్ట్రవ్యాప్తంగా 269 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి 9.71 కోట్ల భోజనాలు అందించారు.
- అన్నదాత సుఖీభవ ద్వారా 46 లక్షల మంది రైతులకు రూ.8,985 కోట్లు మూడు విడతల్లో జమ చేశారు.
- ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పథకం కింద రూ.65 వేల కోట్లకు పైగా పెన్షన్లు పంపిణీ చేశారు.
- మత్స్యకార సేవలో కింద 1.25 లక్షల మందికి రూ.250 కోట్లు అందించారు.
- ఆటో డ్రైవర్లకు రూ.15 వేల చొప్పున సాయం అందిస్తూ 2.90 లక్షల మందికి రూ.436 కోట్లు జమ చేశారు.
- పేదరిక నిర్మూలన లక్ష్యంగా పీ4 కార్యక్రమం ద్వారా 2 లక్షల కుటుంబాలకు చేయూత అందించారు.
- 5.5 లక్షల ఇళ్లు పంపిణీ చేసి, మరో 5 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

**సామాజిక న్యాయం అన్ని వర్గాలకు ప్రాధాన్యం**
**బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు.**

- మైనారిటీ సంక్షేమానికి రూ.3,670 కోట్లు కేటాయించారు.
- 8,427 మంది పాస్టర్లకు గౌరవ వేతనాల కోసం రూ.51 కోట్లు విడుదల చేశారు.
- ఇమాములు, మౌజన్లకు ఏడాదికి రూ.90 కోట్ల సాయం అందిస్తున్నారు.
- చేనేత రంగానికి ఉచిత విద్యుత్ అమలు చేశారు.
- ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 20 లక్షల ఉచిత సోలార్ రూఫ్‌టాప్‌లు లక్ష్యంగా కార్యక్రమాలు చేపట్టారు.
- లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ స్వయం ఉపాధి అవకాశాలు విస్తరించారు.

**యువత ఉపాధి ఉద్యోగాలపై ప్రత్యేక దృష్టి**
**రాష్ట్ర భవిష్యత్‌కు యువతే శక్తి అనే ఆలోచనతో ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుందని మంత్రి పేర్కొన్నారు.**

- 15,941 టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రారంభించారు.
- 5,757 కానిస్టేబుల్ పోస్టుల నియామకాలు పూర్తి చేశారు.
- ప్రభుత్వ ఉద్యోగులకు రూ.21 వేల కోట్ల బకాయిలు చెల్లించారు.
- అన్ని విభాగాల్లో కలిపి 30 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ దిశగా చర్యలు కొనసాగుతున్నాయి.
- 10 వేలకుపైగా పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదల చేశారు.

**మౌలిక వసతులు పెట్టుబడులతో వేగవంతమైన అభివృద్ధి**
**ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం మౌలిక వసతుల రంగంలో వేగంగా ముందుకు సాగుతోందన్నారు.**

- 20,060 కి.మీ పాత్ హోల్ ఫ్రీ రోడ్లు పూర్తి చేశారు.
- రూ.2,500 కోట్లతో రహదారి నిర్మాణాలు కొనసాగుతున్నాయి.
- అమరావతిని భవిష్యత్ నగరంగా అభివృద్ధి చేస్తున్నారు.
- రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి.
- 175 నియోజకవర్గాల్లో MSME పార్కులు ఏర్పాటు లక్ష్యంగా చర్యలు చేపట్టారు.
- గ్రీన్ ఎనర్జీ రంగంలో 90 గిగావాట్ల సామర్థ్య ప్రాజెక్టులకు ఒప్పందాలు జరిగాయి.

**వ్యవసాయం నీటి నిర్వహణ గ్రామీణాభివృద్ధి**
**వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందన్నారు.**

- రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసి 24 గంటల్లో చెల్లింపులు అమలు చేస్తున్నారు.
- సాగునీటి ప్రాజెక్టులకు రూ.24 వేల కోట్ల వ్యయం చేశారు.
- పోలవరం, వెలిగొండ, హంద్రీనీవా వంటి కీలక ప్రాజెక్టుల్లో పురోగతి సాధించారు.
- రాష్ట్రవ్యాప్తంగా కాలువల ఆధునీకరణ, పూడికతీత, నీటి వనరుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టారు.

గొడ్డలి పోటు... వెన్నుపోటు పేటెంట్ సైకోదే - 85% హామీలు ఎగనామం పెట్టిన జగన్

మద్య నిషేదం హామీకి వెన్నుపోటు పొడిచి విషపూరిత మద్యంతో 3రూ.3,500 కోట్లు మద్యంలో లూటీ చేసి తాడేపల్లి ప్యాలెస్కు తరలించారు.

విద్యుత్ ఛార్జీలు పెంచనన్న హామీకి వెన్నుపోటు పొడిచి 9 సార్లు ఛార్జీలు పెంచి రూ.32 వేల కోట్ల భారాలు ప్రజలపై మోపాడు.

మెగా డీఎస్సీ, జనవరిలో జాబ్ క్యాలెండర్ హామీకి వెన్నుపోటు నిర్వీర్యం

ఇద్దరు బిడ్డలకు అమ్మఒడి హామీ పై మాట తప్పి ఒక్కరికే ఇచ్చి తల్లుల్ని మోసం చేశారు

అమ్మఒడికి రూ.13 వేలు ఇచ్చి, నాన్న బుడ్డీలో మద్యం రేట్లు పెంచి ఐదేళ్లల్లో రూ.3 లక్షలు ఒక్కో మందు బాబు కుటుంబం నుంచి లాక్కున్నారు.

ఇలా నవరత్నాల్ని నవ మోసాలు చేశారు.

జీఓ 117 తెచ్చి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నివాస ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్ని మూసివేసి, 5 లక్షల మంది పేద విద్యార్థుల్ని విద్యకు దూరం చేశారు. జీఓ 117ను లోకేష్ రద్దు చేశారు.

రాజన్న అన్న క్యాంటీన్లు తెస్తానన్న హామీకి వెన్నుపోటు పొడిచి ఉన్న అన్న క్యాంటీన్లు రద్దు చేశారు.

అంగన్ వాడీ - ఆశాలకు తెలంగాణ కన్నా రూ.1000 అదనపు జీతం హామీపై మాట తప్పారు.

20 లక్షల గృహాలు ఇస్తానన్న హామీకి వెన్నుపోటు, సెంటు పట్టా పేరుతో రూ.7 వేల కోట్లు లూటీ.

సాగునీటి ప్రాజెక్టులన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తానన్న హామీపై మాట తప్పి, ఇసుక మాఫీయాకు అన్నమయ్య డ్యాము గల్లంతు చేసి 39 మంది ప్రాణాలు పోగొట్టారు.

ఇలా నవరత్నాలు, మేనిఫెస్టో, పాదయాత్ర హామీల్లో 85 శాతం ఎగనామం పెట్టారు.

2014-19 మధ్య చంద్రబాబు ఇచ్చిన నిరుద్యోగ భృతి రద్దు చేశారు. విదేశీ విద్య రద్దు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చెందిన 100కు పైగా పథకాలను రద్దు చేశారు. ఇలా బీసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సబ్ ప్లాన్ నిధులు రూ.1.14 లక్షల కోట్లు దారి మళ్లించాడు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి లక్షలాది ఎకరాల భూముల కబ్జాకు కుట్ర చేశారు.

అమరావతి, పోలవరం డయాఫ్రం వాల్, ప్రార్థనాలయాల్ని, పౌరుల ఆస్తుల్ని ధ్వంసం చేశారు.

ప్రజల ధన, మాన, ప్రాణాలకు, ఆస్తులకు ప్రమాదం తెచ్చారు.

చివరకు తండ్రి ఆస్తిలో చెల్లికి సగభాగం ఇవ్వాలన్న మహిళా ఆస్తి హక్కు చట్టానికి వెన్నుపోటు.

తన అవలక్షణాల్ని ఎదుటి వారికి అంటగట్టి చెప్పిన అబద్ధమే వంద సార్లు చెప్పడం జగన్ నైజం.

గొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారాల్ని తిప్పి కొడదాం... కూటమి ప్రభుత్వ విజయాల్ని క్షేత్రస్థాయిలో బ్రాండింగ్ చేద్దాం... స్వర్ణాంధ్ర విజన్ 2047తో దేశంలో అగ్రస్థానంలో నిలుద్దాం.

ప్రజల నమ్మకమే ప్రభుత్వానికి బలం

సంక్షేమంఅభివృద్ధిపారదర్శక పాలనతో రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర దిశగా ముందుకు తీసుకెళ్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రజల భాగస్వామ్యంతో రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

"ప్రతి పథకం వెనుక ఒక కుటుంబం ఆశడ ప్రతి నిర్ణయం వెనుక ప్రజా ప్రయోజనండ ప్రతి విజయం వెనుక రాష్ట్ర ప్రజల విశ్వాసం ఉంది" అని మంత్రి పేర్కొన్నారు.

# విజయోత్సవ సభకు తరలి వెళ్ళిన పట్లవీడు టీడీపీ నాయకులు, కార్యకర్తలు



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, జూన్ 15;**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొన్న సందర్భంగా పల్నాడు జిల్లా నరసరావుపేట లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో సోమవారం విజయోత్సవ సభను ఏర్పాటు చేయటం జరిగింది.

ఈ విజయోత్సవ సభకు వెల్దుర్తి మండలం పట్లవీడు గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు బోయిన చిన్న లింగయ్య నాయకత్వం లో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్ళటం జరిగింది.

# సాయినాథుని సన్నిధిలో 19వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభం

## సోమవారం ప్రత్యేక పూజలు, హోమాలు, అన్నదానంతో భక్తి పారవశ్యం





**చింతపల్లి, జూన్ 15 (జనసముద్రం న్యూస్):**

చింతపల్లి మండల కేంద్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీ సాయిబాబా దేవాలయంలో 19వ వార్షికోత్సవ మహోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి.

ఉత్సవాల తొలి రోజు ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోగా, వేద మంత్రోచ్చారణలు, ప్రత్యేక పూజలు, హోమాలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఉదయం మంగళ వాయిద్యాల సంగోషతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం వేద స్వస్తి, గోపూజ, భూతబలి, యాగశాల ప్రవేశం, విఘ్నేశ్వర పూజ, శైవశు ద్ధి, మహాపుణ్యాహవాచనం, పంచగవ్య ఆరాధన, ఆలయ విగ్రహ సంప్రోక్షణ, పంచగవ్య ప్రాశనం తదితర వైదిక కార్యక్రమాలను వేదపండితులు ఘనంగా నిర్వహించారు.

అనంతరం శ్రీ సాయిబాబాకు ప్రత్యేక అభిషేకం, అర్చనలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. తదుపరి యాగశాలలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక హోమ కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు సాయినాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు.

మధ్యాహ్నంనిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం భజన మండళ్ల ఆధ్వర్యంలో సాయినామ సంకీర్తనలు, భక్తి గీతాలాపనలు, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, మూడు రోజులపాటు జరగనున్న వార్షికోత్సవ మహోత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

ఉత్సవాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక సౌకర్యాలు కల్పించినట్లు వెల్లడించారు.

# భూమి సరిహద్దు వివాదం హత్యకు దారి

## రాళ్లతో దాడి చేసి రైతు హత్య.. ఇద్దరు సోదరులపై హత్య కేసు

**చింతపల్లి, జూన్ 15 (జనసముద్రం న్యూస్):**

నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలోని రోటిగడ్డ తండాలో భూమి సరిహద్దు వివాదం ఓ రైతు ప్రాణాలను బలిగొన్న విషాద ఘటన ఆదివారం చోటుచేసుకుంది. తక్కెల్లపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలోని వ్యవసాయ భూమి వద్ద జరిగిన ఘర్షణలో రాళ్లతో దాడికి గురైన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందడంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రోటిగడ్డ తండాకు చెందిన నేనావత్ రవీందర్ (40) తన పొరుగు భూయజమానులైన ఇస్లావత్ రవి (38), ఇస్లావత్ రాజేందర్ (35)లతో కలిసి తక్కెల్లపల్లి గ్రామ శివారులోని తమ రెండు ఎకరాల భూమికి సంబంధించిన సరిహద్దు గుర్తింపు పనులు చేపట్టారు. ఈ క్రమంలో భూమి గెట్టు విషయంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకోగా, అది క్రమంగా ఘర్షణకు దారితీసింది. ఆగ్రహానికి లోనైన ఇస్లావత్ రవి, రాజేందర్‌లు రవీందర్‌పై రాళ్లతో దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ దాడిలో రవీందర్ తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యులు, బంధువులు వెంటనే ఆయనను మాల్ ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని మహోనియా ఆసుపత్రికి తరలించారు.



అయితే చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి సుమారు 8.30 గంటల సమయంలో రవీందర్ మృతి చెందినట్లు ఆసుపత్రి వర్గాలు పోలీసులకు సమాచారం అందించాయి. మృతుడి బంధువు నేనావత్ చైతన్య ఫిర్యాదు మేరకు చింతపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

ఘటనపై స్పందించిన పోలీసులు నిందితులైన ఇస్లావత్ రవి, ఇస్లావత్ రాజేందర్‌లపై హత్య కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ ఘటనతో రోటిగడ్డ తండాలో విషాదఛాయలు అలుముకోగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గ్రామంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్ ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
जनासमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
సంప్రదించండి..9494184136
www.janasamudram.com
www.epaper.janasamudram.com

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram